11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 50 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 27 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥
VOLUME :9 ISSUE : 50 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 27 OCTOBER 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు

- వైసీపీ అనుబంధ సోషల్ మీడియాపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- గతంలోనే ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిజాలు వెల్లడించామన్న మంత్రి
- అది రాజకీయ పార్టీనా లేక నేరగాళ్ల ముఠానా అని ఘాటు వ్యాఖ్య
- ఫేక్ ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం
- ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని నారా లోకేశ్ సూచన



పెన్ పవర్ డెస్క్:ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన ‘ఎక్స్’ ద్వారా హెచ్చరించారు. “తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున ‘ఫ్యాక్ట్ చెక్’ లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని ‘హ్యాబిచ్యువల్ అఫెండర్స్’ (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను” అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.



## మొంథా తుపాను ఎఫెక్ట్ నిర్మలా సీతారామన్ ఏపీ పర్యటన వాయిదా

- ఈ నెల 28న అమరావతిలో పర్యటించాల్సి ఉన్న కేంద్ర మంత్రి
- ఒకేసారి 12 బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయాలకు శంకుస్థాపన
- అదే రోజు ఉత్తర కోస్తాలో తీరం దాటనున్న మొంథా తుపాను
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు అధికార యంత్రాంగం హెచ్చరికలు
- త్వరలో నిర్మల పర్యటనకు కొత్త తేదీ ఖరారు చేసే అవకాశం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌పై ‘మొంథా’ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది.

వివరాలు 2లో..



## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సూచన
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆర్డర్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం

వివరాలు 2లో..

## కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి.. మన్ కీ బాత్ లో యువతకు ప్రధాని మోదీ పిలుపు



పెన్ పవర్ డెస్క్: ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ‘బ్రిటిష్ వర్ల దోపిడీ, నిజాం దురాగతాలు పెరిగిపోయిన సమయంలో 20 ఏండ్ల యువకుడుఎదురు నిలబడ్డాడు. తన పోరాటంలో

వివరాలు 2లో..

## 8 నెలల్లో 8 యుద్ధాలు ఆపేశా.. త్వరలో పాక్-ఆఫ్ఘాన్ వివాదం ముగిస్తా



పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ మరో సారి సెల్ఫ్ డబ్బా కొట్టుకు న్నారు. తాను అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక 8 నెల్లలో 8 యు ద్ధాలు ఆపానని ప్రగల్భాలు పలికారు. త్వరలోనే పాక్-ఆఫ్ఘాన్ వివాదాన్ని

వివరాలు 2లో..

## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. 71 మంది నక్సలైట్లు సరెండర్



పెన్ పవర్ డెస్క్: ఆపరేషన్ కగార్, అగ్రనేతల వరుస లొంగుబాట్లతో దిక్కుతోచని స్థితిలో ఉన్న మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మావోయిస్ట్ పార్టీకి చెందిన మరో 71 మంది నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట సరెండర్

వివరాలు 2లో..

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం పుతిన్ సంచలన ప్రకటన



- రష్యా ‘బురవెస్ట్నిక్’ అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన
- ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి
- పరీక్షలో 14,000 కిలోమీటర్లు ప్రయాణించిన క్షిపణి
- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలకు బలమైన సంకేతం
- ఇది ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేక ఆయుధమన్న పుతిన్

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే ‘బురవెస్ట్నిక్’ క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్

వివరాలు 2లో..

## ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు: జగన్ పై సోమిరెడ్డి ఫైర్

- జగన్ రెడ్డి ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందన్న సోమిరెడ్డి
- అసెంబ్లీకి రాని వ్యక్తి రెండున్నర గంటలు ప్రెస్ మీట్ పెట్టాడని వ్యాఖ్యలు
- అన్నీ పచ్చి అబద్ధాలు చెప్పి రికార్డు సృష్టించాడని వ్యంగ్యం
- జగన్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించాలని సలహా



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని సలహా ఇచ్చారు. “జగన్ లో ఏదో తేడా కనిపిస్తోంది. భారతమ్మా.. వెంటనే ట్రీట్మెంట్ చేయించండి. జగన్ రెడ్డిలో నాకు ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు.

వివరాలు 2లో..

## నీటి అడుగున నిఘా కోసం దెయ్యం రోబో.. చైనా శాస్త్రవేత్తల అద్భుతం!

- సముద్ర గర్భంలో రహస్య మిషన్ల కోసం జెల్లీఫిష్ రోబో
- చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ‘అండర్‌వాటర్ ఫాంటమ్’
- నిజమైన జెల్లీఫిష్‌ను పూర్తిగా పోలిన పారదర్శక నిర్మాణం
- కెమెరా, ఏఐ చిప్‌తో లక్ష్యాలను గుర్తించగల సామర్థ్యం
- సముద్ర జీవులకు ఎలాంటి హాని లేకుండా పర్యవేక్షణ
- నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ పరిశోధకుల ఆవిష్కరణ



పెన్ పవర్ డెస్క్:సముద్ర గర్భంలో రహస్య ఆపరేషన్లు, నిఘా కార్యకలాపాల కోసం చైనా శాస్త్రవేత్తలు ఒక ప్రత్యేకమైన రోబోను అభివృద్ధి చేశారు. చూడటానికి అచ్చం నిజమైన జెల్లీఫిష్‌లా కనిపించే ఈ రోబోను “అండర్‌వాటర్ ఫాంటమ్” (కనిపించని దెయ్యం) అని పిలుస్తున్నారు. సముద్ర పర్యావరణానికి, జీవులకు ఎలాంటి

వివరాలు 2లో..

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం... సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల



- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- తొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు
- స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటు
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో బీహార్ ఎన్నికల పోలింగ్
- ‘ఇండియా’ కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించిన విపక్షాలు

వివరాలు 2లో..

## ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు ఉంటాయి




- రాష్ట్రానికి పొంచి ఉన్న ‘మొంథా’ తుపాను ప్రమాదం
- విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ

వివరాలు 2లో..

# ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు ఉంటాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'మొంథా' తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే 'మొంథా' తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు. ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎడిటర్ వ్యూ

## జగన్ అరెస్ట్ బీజేపీ లక్ష్యం...ఇదే ఖాయం !

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ ని అరెస్ట్ చేయాలని ఎవరికి ఉంటుంది అంటే ఎక్కువ మంది చెప్పే మాట టీడీపీకే అని. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి వైసీపీకి మధ్య హోరాహోరీ పోరు ఉంటుంది. అధికార మార్పిడి ఈ రెండు పార్టీల మధ్యనే జరుగుతుంది. బీజేపీకి ఏపీలో పెద్దగా బలం అయితే లేదు. ఇక కూటమి కట్టి కొన్ని సీట్లు ఏపీలో గెలుచుకుంది జాతీయ స్థాయిలో అయితే దీర్ఘకాలం బీజేపీ పాలించాలని చూస్తోంది. దానికోసం అన్ని పార్టీలతోనూ సఖ్యతను నెరుపుతోంది. ఏపీ విషయానికి వస్తే అన్నీ పార్టీలు ఎన్డీయే పార్టనర్స్ అనే బీజేపీ ప్రత్యర్థులు అంటారు. వారు అనడమే కాదు, ఏపీలో కనిపిస్తున్న రాజకీయ దృశ్యం అలాగే ఉంది కూడా. ఆ మధ్యన జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఏపీలో టీడీపీ జనసేనతో పాటు వైసీపీ ఎంపీలు కూడా ఎన్డీయే అభ్యర్థికే ఓటేశాయి.

**కచ్చితంగా అరెస్ట్ :**
ఇదిలా ఉంటే ఏపీ కూటమిలో బీజేపీ తరఫున మంత్రిగా వ్యవహరిస్తున్న సత్య కుమార్ యాదవ్ తాజాగా ఒక ప్రముఖ టీవీ చానల్ తో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జగన్ అరెస్ట్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ని ఎపుడు అరెస్ట్ చేస్తారు అంటే తొందరలోనే ఏ మాత్రం తడుముకోకుండా సత్య కుమార్ యాదవ్ జవాబు ఇవ్వడం విశేషం. లిక్కర్ స్కాం సహా అనేక విషయాలలో గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు అన్ని విధాలుగా దోచేసి సొంత ఖజానా నింపుకున్నారని ఆయన ఆరోపించారు. అందుకే దీని మీద కూటమి ప్రభుత్వం విచారణ చేయిస్తోంది అని ఆయన అన్నారు.

**సూత్రధారి కూడా :**
లిక్కర్ స్కాం లో ఇప్పటిదాకా పాత్రధారులే అరెస్ట్ అయ్యారని సత్య కుమార్ యాదవ్ చెప్పారు. అయితే ఈ కేసుని మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. అది పూర్తి అయినపుడు అన్ని ఆధారాలు లభ్యం అయినపుడు సూత్రధారిని కూడా అరెస్ట్ చేస్తామని ఆయన జగన్ అరెస్టు గురించి హింట్ ఇచ్చారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. బీజేపీ ఏ రకమైన అవినీతిని సహించే ప్రసక్తి లేదని సత్య కుమార్ యాదవ్ గట్టిగా చెప్పారు.

**మద్దతు అన్నది మర్యాదకే :**
ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ నుంచి మద్దతు తీసుకోవడం అన్నది కేవలం మర్యాద కోసమే అని అన్నారు. అది రాజ్యాంగబద్ధమైన పదవి అన్నది అంతా గుర్తు ఉంచుకోవాలని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని పదవి కోసం ఏకాభిప్రాయం కోసం బీజేపీ తన వంతుగా ప్రయత్నం చేసింది అన్నారు. ఈ విషయంలో కేవలం వైసీపీని మాత్రమే మద్దతు కోరలేదని మమతా బెనర్జీ వామపక్షాలు మజ్లిస్ పార్టీ ఇలా అందరికీ అడిగామని అన్నారు. రాజ్యాంగ పదవి విషయంలో పోటీ ఉండకూడదు అన్నది బీజేపీ విధానం అని ఆయన చెప్పారు. అంతమాత్రం చేత వైసీపీతో ఏదో తెర వెనక బంధం ఉందని ఎవరూ అనుకోవాల్సిన అవసరం అయితే లేదని ఆయన స్పష్టం చేశారు.

**తీవ్ర వ్యాఖ్యలు :**
వైసీపీ మీద సత్య కుమార్ యాదవ్ టీడీపీ తరహాలోనే తీవ్ర వ్యాఖ్యమే చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నష్టపరచారని అయిదేళ్ళ పాలనలో అన్యాయం జరిగిందని అన్నారు. అందుకే వైసీపీ విషయంలో బీజేపీ కూడా ఏ విధమైన సాఫ్ట్ కార్నర్ చూపించేది ఉండదని అన్నారు. కూటమిలోని టీడీపీ సహా ఇతర మిత్రులతో పాటు బీజేపీ కూడా జగన్ అరెస్టుని నూరు శాతం కోరుకుంటోందని అయితే అన్ని ఆధారాలు లభించిన తరువాతనే ఏదైనా జరుగుతుందని ఆయన చెప్పడం విశేషం. ఒక విధంగా ఒక బీజేపీ కీలక నేత జగన్ కి ఫుల్ యాంటీగా ఆయన అరెస్టుని కోరుకుంటూ స్టేట్మెంట్ ఇవ్వడం అంటే ఒక సంచలనంగానే చెప్పాల్సి ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## నీటి అడుగున నిఘా కోసం దెయ్యం రోబో.. చైనా శాస్త్రవేత్తల అద్భుతం!

- మొదటి పేజి తరువాయి
హాని కలగకుండా ఇది తన పని తాను చేసుకుపోవడం దీని ప్రత్యేకత. చైనాలోని నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుడు టావో కాయ్ నేతృత్వంలోని బృందం ఈ బయోనిక్ జెల్లీఫిష్‌ను రూపొందించింది. హైడ్రోజెల్ ఎలక్ట్రోడ్ అనే ప్రత్యేక పదార్థంతో దీని పారదర్శక శరీరాన్ని, టెంటకిల్స్‌ను తయారు చేశారు. ఇది నీటిలో కదులుతున్నప్పుడు నిజమైన జెల్లీఫిష్‌కు, దీనికి తేడాను గుర్తించడం చాలా కష్టం. 120 మిల్లీమీటర్ల వ్యాసం, కేవలం 56 గ్రాముల బరువుతో ఇది చాలా కాంపాక్ట్‌గా ఉంటుంది. ఈ రోబో పనితీరు గురించి టావో కాయ్ వివరిస్తూ, "ఇది చాలా తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటుంది. దాదాపు శబ్దం చేయకుండా పనిచేస్తుంది. దీని స్వరూపం నిజమైన జీవిలాగే ఉండటం వల్ల సముద్ర గర్భంలో రహస్య నిఘాకు, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను పరిశీలించడానికి, నీటి అడుగున ఉన్న నిర్మాణాలను కచ్చితత్వంతో తనిఖీ చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని సైన్స్ అండ్ టెక్నాలజీ డైలీకి తెలిపారు. ఈ రోబోలో ఒక కెమెరా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌ను అమర్చారు. మెషిన్ లెర్నింగ్ ద్వారా ఇది నీటి అడుగున ఉన్న లక్ష్యాలను స్వయంగా గుర్తించగలదు. జెల్లీఫిష్ నాడీ సంకేతాలను అనుకరించే ఎలక్ట్రోస్టాటిక్ హైడ్రాలిక్ యాక్చ్యుయేటర్ సాయంతో ఇది కదులుతుంది. ఇటీవలే చైనా ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీలో ప్రసారమైన ఒక సైన్స్ కార్యక్రమంలో ఈ రోబో సామర్థ్యాలను ప్రదర్శించారు. నీటి ప్రవాహంలో మార్పులు వచ్చినా స్థిరంగా ఉండటం, క్లౌన్‌ఫిష్ వంటి నిర్దిష్ట జీవులను కచ్చితత్వంతో గుర్తించడం వంటివి చేసి చూపించారు. నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ రోబోటిక్స్, ఏరోస్పేస్ రంగంలో అత్యాధునిక పరిశోధనలకు ప్రసిద్ధి చెందింది. పక్షులు, కీటకాలను పోలిన రోబోలను తయారు చేయడంలో ఈ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సముద్ర గర్భంలో అన్వేషణకు సంబంధించిన ఇంధన సామర్థ్యం, నిశ్శబ్ద పనితీరు వంటి సవాళ్లను అధిగమించడంలో ఈ జెల్లీఫిష్ రోబో ఒక కీలక ముందడుగు అని నిపుణులు భావిస్తున్నారు.

తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని సలహా ఇచ్చారు. "జగన్ లో ఏదో తేడా కనిపిస్తోంది. భారతమ్మా.. వెంటనే ట్రీట్మెంట్ చేయించండి. జగన్ రెడ్డిలో నాకు ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలి... కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు... ప్రపంచంలోనే ఉండరేమో! పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ... ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్లో రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు... కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు... ఆ మరుసటి రోజు అది తెచ్చింది తానే అంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్... తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా" అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు.
బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి.. మన్ కీ బాత్ లో యువతకు ప్రధాని మోదీ పిలుపు

- మొదటి పేజి తరువాయి
నిజాం అధికారిని చంపి, అరెస్టు నుంచి తప్పించు కున్నాడు. నేను మాట్లాడేది కొమురం భీమ్ గురించే. ఈ నెల 22న ఆయన జయంతి జరిగింది. ఎంతో మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన భీమ్ గురించి యువత తెలుసు కోవాలి' అని మన్ కీ బాత్ బాత్ లో పిలుపునిచ్చారు. పండుగల సమయంలో దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ విజ్ఞప్తి చేశారు. మన పండుగలు సామాజిక ఐక్యతకు ఉదాహరణ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు, నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రభు త్వం సాధించిన విజయాన్ని ప్రశంసించారు. మానవ శ్రేయస్సుకు
ఉపయోగపడే విధంగా దేశ ప్రజలంతా మొక్కలు నాటాలని, మన గ్రంథాలలో ఇదే విషయాన్ని వివరించారని గుర్తు చేశారు. ఈ నెల 31న జరగనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని గుర్తు చేసుకున్న పీఎం.. ఆ రోజున దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతా పరుగు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

# 8 నెలల్లో 8 యుద్ధాలు ఆపేశా.. త్వరలో పాక్-ఆఫ్ఘాన్ వివాదం ముగిస్తా

- మొదటి పేజి తరువాయి
కూడా పరిష్కరిస్తానని అతి విశ్వాసం ప్రదర్శించారు. ఆదివారం (అక్టోబర్ 27) మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన ASEAN శిఖరాగ్ర సమావేశం సందర్భంగా థాయిలాండ్-కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. తన నాయకత్వంలో ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ముగించానని చెప్పారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య కూడా త్వరగా శాంతిని తీసుకువస్తానని.. ఆ రెండు దేశాల అధినేతలు తనకు చాలా బాగా తెలుసని పేర్కొన్నారు. ఎనిమిది నెలల్లో 8 యుద్ధాలు ముగించడం అనేది గతంలో ఎప్పుడూ జరగలేదని.. ఇకమీదట కూడా ఇది సాధ్యం కాదని పగల్భాలు పలికారు. యుద్ధాలను ముగించడం అనేది ఒక గొప్ప పనిగా తాను భావిస్తున్నానని.. లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలిగితే అది గొప్ప కృషి అవుతుందన్నారు. ఒక యుద్ధాన్ని పరిష్కరించిన ఏ అధ్యక్షుడి గురించి తాను ఆలోచించలేనని.. వాళ్లు కేవలం యుద్ధాలను ప్రారంభిస్తారని.. వాటిని పరిష్కరించరన్నారు. కాగా, ట్రంప్ తాను ఆపానని చెప్పుకుంటున్న 8 యుద్ధాల్లో ఇండియా, పాక్ వివాదం కూడా ఒకటి. కానీ ట్రంప్ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడూ తిప్పికొట్టింది. ఇండియా, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో వ్యక్తి లేదా దేశ ప్రమేయం లేదని ట్రంప్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చింది. ఇండియా ఎన్నోసార్లు ఖండించినప్పటికీ.. ఇండియా, పాక్ వార్ తానే ఆపానని డప్పు కొట్టుకుంటున్నారు.

# ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

- మొదటి పేజి తరువాయి
యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు.
నాటో దేశాలు '%ూజ-శ%-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్ట్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు. ఈ ఆయుధాన్ని మోహరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆయన జనరల్ గెరాసిమోవ్‌ను ఆదేశించారు. 2001లో యాంటీ-బాలిస్టిక్ మిస్సైల్ ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడం, నాటో కూటమిని విస్తరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా 2018లోనే పుతిన్ ఈ క్షిపణి గురించి తొలిసారి ప్రకటించారు. ఉక్రెయిన్‌కు అమెరికా అత్యాధునిక ఆయుధాలు, నిఘా సమాచారం అందిస్తున్న నేపథ్యంలో, రష్యాపై దాడి చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించేందుకే ఈ పరీక్షను సరైన సమయంలో నిర్వహించినట్లు స్పష్టమవుతోంది.

# ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు: జగన్ పై సోమిరెడ్డి ఫైర్

- మొదటి పేజి తరువాయి
దమ్ముంటే అసెంబ్లీకి రావాలి... కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు... ప్రపంచంలోనే ఉండరేమో! పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ... ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్లో రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు... కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు... ఆ మరుసటి రోజు అది తెచ్చింది తానే అంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్... తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా" అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# నిర్మలా సీతారామన్ ఏపీ పర్యటన వాయిదా

- మొదటి పేజి తరువాయి
ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం, ఆమె ఈ నెల 28న రాజధాని అమరావతిలో పర్యటించాల్సి ఉంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడి, ఈ నెల 28వ తేదీన ఉత్తర కోస్తాంధ్రలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రమంత్రి పర్యటన వాయిదా వేశారు. నిర్మలా సీతారామన్ అమరావతిలో ఒకే రోజున 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే, తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడమే సరైనదని భావించారు. త్వరలోనే పర్యటనకు సంబంధించిన కొత్త తేదీని ఖరారు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. 71 మంది నక్సలైట్లు సరెండర్

- మొదటి పేజి తరువాయి
అయ్యారు. లొంగిపోయిన వారు కాంకేర్, నారాయణ్ పూర్ జిల్లాలకు చెందిన మావోయిస్టులుగా తెలుస్తోంది. ఇందులో డివిజన్ కమిటీ నాయకులు, పలువురు ముఖ్య నేతలు ఉన్నట్లు సమాచారం. కాంకేర్ ప్రాంతం నుంచి 50 మంది, నారాయణ్ పూర్ జిల్లాలో 21 మంది.. మొత్తం 71 మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. సరెండర్ అయినవారిలో13 మంది మహిళా నక్సల్స్ కూడా ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన నక్సలైట్లు 18 ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలుస్తోంది. కాగా, ఆపరేషన్ కగార్, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల మరణం తర్వాత మావోయిస్టు పార్టీ రెండు వర్గాలు చీలిపోయింది. మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్, సెంట్రల్ కమిటీ మెంబర్ ఆశన్న అలియాస్ సతీష్ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయం తీసుకోగా.. మరో వర్గం మాత్రం ఆయుధాలు వీడే ప్రసక్తే లేదని ప్రకటించాయి. ఈ క్రమంలో మల్లోజుల, ఆశన్న గన్ డౌన్ చేసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ దెబ్బ నుంచి పూర్తిగా తేరుకోకముందే మరో 71 మంది మల్లోజుల, ఆశన్న బాటలోనే నడవడంతో మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి
తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాను వాడుకోవాలి..**
మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

**రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**
తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు**
రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం**
తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి**
పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

## పినిపే శ్రీకాంత్ జన్మదిన వేడుకలకు
# విచ్చేసిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఘన స్వాగతం

**అమలాపురం రూరల్, అక్టోబర్ 26 పెన్ పవర్:**అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి స్థానిక నేతలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన శ్రీను, జెడ్పీటీసీ పందిరి శ్రీహరి పుష్పగుచ్ఛాలు అందించి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని సత్కరించారు. కార్యక్రమానికి ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## 'మొంథా తుపానుపై ప్రజలను
# అప్రమత్తం చేయాలి

**జిల్లా కలెక్టర్ కు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ లో సూచన**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26**

మొంథా' తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా "మొంథా" తుఫాన్ పై ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి సూచించారు. తుఫాన్ ప్రభావం, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిత్యావసర వస్తువులకు, తాగునీటి సరఫరాకు అంతరా యం కలగకుండా చూసుకోవాలన్నారు. సహాయక చర్యలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎర్రకాలువ ముంపుకు పంట నష్టపోకుండా రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని, ఎర్రకాలువ గట్లు తెగకుండా పటిష్ట పరిచేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురికాకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

# నంది లేని శివాలయం నందంపూడి





## నూరు రెట్లు ఫలితమిచ్చే రామలింగేశ్వరుడు
### పశ్చిమాభిముఖుడుగా శివవుడు దర్శనం

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 26:**శివుని వాహనం నందీశ్వరుడని అందరికీ తెలిసిందే.... ప్రతి శివాలయం లోనూ నందీశ్వరుడు పరమేశ్వరుని గర్భాలయం బయటే ఉంటాడు. అయితే నంది
లేకుండా శివాలయం ఉంటుందా అంటే, ఉంది మరి. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం నందంపూడిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామ లింగేస్వరా
స్వామి ఆలయంలో నంది లేకుండానే శివాలయం ఉంది. బహుశా దేశంలోనే నంది లేకుండా ఉన్న శివాలయం ఇది ఒకటే కావచ్చు. ఇక్కడ స్థలపురాణం, మహిమాన్విత క్షేత్ర విశేషాలు గురించి తెలుసుకోవాలసిందే.
ఆలయ చరిత్ర... త్రేతాయుగంలో పరశురాముడు ఈ ఆలయాన్ని ప్రతిష్టించినట్లు లింగ పురాణం ఆధారంగా తెలుస్తోంది. క్రీస్తు శకం 11వ శతాబ్దంలో అప్పటి పాలకులు ఈ ఆల యాన్ని నిర్మించినట్లు ఆలయంలో లభించిన రాతి, తామ్ర శాసనాల ద్వారా తెలియ వచ్చింది. ఈ ఆలయానికి సంబంధించిన మరిన్ని విశేషాలను ఆలయ అర్చకులు యలమంచిలి సుబ్రహ్మణ్య శర్మ వివరించారు.
నందంపూడి శివాలయంలో శివుడు
పశ్చిమాభిముఖుడుగా ఉంటా డని, గర్భాలయంలో పానుపట్టం ఉండదని తెలిపారు. ముఖ్యంగా అమ్మవారు గర్భాలయంలో ఉండరని, అంతరాలయంలో
ఉత్తరాభి ముఖంగా ప్రతిష్ఠితమై ఉన్నారని వివరించారు.
గ్రామ చరిత్ర..: నందంపూడి గ్రామాన్ని 11వ శతాబ్దంలో రాజమహేంద్ర "వరాన్ని పాలించిన రాజ రాజ నరేంద్రుడు నన్నయ్య భట్టుకు అగ్రహారం గా దానం
చేసాడని తెలుస్తోంది. అయితే ఆలయంలో ఉండే రాతి శాసనం పై ఆనందపురి అని లిఖించబడింది. కాలక్రమేణా అది నందంపూడి గా మారిందని ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు.
సంతాన పార్వతీ అమ్మవారి ప్రతిష్ఠ..: జమదగ్ని మహర్షి, రేణుకల కు మారుడు, బ్రహ్మచారి అయిన పరశురాముడు ఆలయంలో రామలింగేశ్వరుని మా
త్రమే ప్రతిష్టించడంతో నందంపూడి గ్రామంలో దంపతులెవ్వరికీ ఆరోజులలో సంతానం లేకుండా పోయిందని, వారి బంధువులు, స్నేహితుల వద్ద నుండి పిల్లలను
దత్తత తెచ్చుకొనేవారని,వారి వివాహానంతరం వారికి సైతం సంతానం కలగకపోవ
డంతో గ్రామ జమిందార్ వడ్లమాని కామేశ్వరరావు ముత్తాతల హయాంలో ఒక మహిమాన్విత స్వామీజీ గ్రామానికి రావడంతో ఆయనకు గ్రామస్తులు తమ సంతా
నలేమి సమస్య గురించి మొరపెట్టుకొన్నారని ఆలయ అర్చకులు శర్మ తెలిపారు. ఆ
స్వామీజీ తన దివ్యదృష్టితో పరిస్థితిని తెలుసుకొని సుమారు 350 సంవత్సరాల క్రితం) పార్వతి అమ్మవారిని ప్రతిష్టించడం తో అప్పటి నుండి ఆ గ్రామంలోని
ప్రజలకు సంతానం కలుగుతోందని, దీనితో అమ్మవారు సంతాన పార్వతి గా ఖ్యాతిగాంచారని సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. అంతేకాకుండా సంతాన పార్వతీ అమ్మవారి మహిమలను తెలుసుకొన్న, సంతానలేమితో బాధపడుతున్న కొంతమంది బయట ప్రాంత వాసులు కూడా అమ్మవారిని దర్శించుకుని సంతానాన్ని పొందిన
దాఖలాలున్నాయని సుబ్రమణ్య శర్మ తెలిపారు. నంది వాహనం ఎందుకుండదంటే..: సాధారణంగా ప్రతి దేవాలయం లో కొలువై ఉన్న భగవంతునికి ఒక వాహనం ఉంటుంది. పరమేశ్వరునికి
ప్రథమగణాలలో అతిముఖ్యుడైన నంది వాహనం గా ఉంటూ, ప్రతి శివాలయంలో నంది విగ్రహరూపంలో గర్భాలయంలో వేంచేసి ఉన్న, లింగాకారంలోని
పరమేశ్వరునికి అభిముఖంగా అంతరాలయంలో ఉంటుందని సుబ్రమణ్య శర్మ తెలిపారు. మనం ఆయా ఆలయాలలో నెలకొని ఉన్న భగవంతుని దర్శించుకోవడానికి వెళ్ళినప్పుడు, ఆ భగవంతుని వాహనం అనుమతి తీసుకుని,
దర్శించుకోవడం ఆనవాయితీ. అయితే నందీశ్వరుడు, పరమేశ్వరుని ఒక కోరిక
కోరాడని, తన అనుమతి లేకుండా భక్తులకు నేరుగా శివ దర్శనం ఇవ్వాలని కోరడంతో ఈ ఆల యంలో మాత్రమే నంది ఉండదని వివరించారు. అందువల్లే
ఈ శివాలయంలో భగవంతుని భక్తి శ్రద్ధలతో దర్శించుకొని సేవిస్తే నూరు రెట్ల ఫలితం లభిస్తుందని సుబ్రమణ్య శర్మ వివరించారు

## సురక్షితంగా ఉండండి..
# అప్రమత్తతే మన భద్రత



- మొంథా తుఫాను నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెడ్ అలర్ట్
- తీర జిల్లాల్లో ప్రత్యేక అధికారులు నియామకం -మంత్రి సుభాష్

**రామచంద్రపురం, అక్టోబర్ 26 ,పెన్ పవర్:**బంగాళాఖాతంలో ఏర్పడి తీవ్రమవుతున్న మొంథా తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో విద్యార్థుల భద్రత కోసం అక్టోబర్ 28, 29 తేదీలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.పరి స్థితిని బట్టి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.తీరప్రాంతాల్లో తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో,ప్రమాద ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందస్తు చర్యలతో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేయడంతో పాటు ఇప్పటికే అనుస రించాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత జిల్లాలైన కృష్ణా,గోదావరి, ఉత్తరాంధ్ర ప్రజలు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.తుఫాను అక్టోబర్ 28వ తేదీ రాత్రి కృష్ణా%-%విశాఖపట్నం మద్య కాకినాడ సమీప తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు తెలిపారు.తుఫాను ముఖ్య హెచ్చరికలు %-% మంత్రి సూచనలు:గరిష్ట గాలి వేగం 90%-%110 కిమీ వరకు ఉండే అవకాశం ప్రజలు వీధుల్లోకి రావద్దని,ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని సూచన.మత్స్య కారులు సముద్రంలోకి వెళ్లకుండా హార్బర్‌లో పడవలను నిలిపివేయాలిలైఫ్ జాకెట్లు,రెస్క్యూ సామాగ్రి సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు
అత్యంత ప్రమాద ప్రాంతాల ప్రజల తరలింపు ఇప్పటికే ప్రారంభమైంది. పిల్లలు,వృద్ధులకు ప్రత్యేక జాగ్రత్తలు అవసరం.రవాణా,ప్రయాణాలను వెంటనే వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు కలెక్టర్,ఆర్డీవో,తహసీల్దార్ కార్యాల యాలలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.విద్యుత్ మరియు కమ్యూనికేషన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.
ప్రజలు భయపడకుండా, ప్రభుత్వం మరియు అధికారులు ఇచ్చే సూచనలను ఖచ్చితంగా పాటించాలని మంత్రి సుభాష్ కోరారు.

# దళితుడిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి..





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 26:** దళితుడిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని కోరుకొండలో దళితులు నిరసనకు దిగారు. కోరుకొండ బస్టాండ్ సమీపం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు హర్ష కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవి హర్ష కుమార్ మాట్లాడుతూ కోరుకొండ మండలం గాడాల గ్రామంలో కొంతమంది యువకులు పాముల శ్రీను పై సెప్టెంబర్ 30వ తారీఖున దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో కొంతమంది యువకులు కరెంటు స్తంభానికి తాళ్లతో కట్టేసి కొట్టారని కొట్టిన వారిలో తొమ్మిది మంది యువకులు ఉన్నారని వారిలో నలుగురిని అరెస్టు చేశారని మిగతా ఐదుగురు పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారని దాదాపు నెల రోజులు గడుస్తున్న ఆ యువకులను పట్టుకోలేకపోయారని హర్ష కుమార్ అన్నారు. దళితులపై జరిగిన దాడిలో మిగిలిన వారిని పట్టుకోవాలని లేకపోతే బుధవారం నాడు రాష్ట్రస్థాయిలో దళితులు నిరసన తెలియజేస్తారని హర్ష కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం సీతానగరం కోరుకొండ గోకవరం మండలాల నుండి దళిత సోదరులు పాల్గొన్నారు.

- కోరుకొండ బస్టాండ్ సమీప వద్ద నిరసన తెలియజేసిన దళితులు..
- నెల రోజులు గడుస్తున్న నిందితులను పట్టుకోలేదు మాజీ పార్లమెంట్ సభ్యులు జివి హర్ష కుమార్..
- నిందితులను పట్టుకోకపోతే బుధవారం రాష్ట్రస్థాయిలో నిరసన నిర్వహిస్తాం..

# దారంతా గుంతలు.. అధికారుల కళ్ళకు గంతలు

**ఏలూరు అక్టోబర్ 26 పెన్ పవర్ :** ఏలూరు నగరపాలక సంస్థ 18వ డివిజన్ గొల్లయి గూడెం కాలనీలో రహదారి ఇలా దారుణంగా తయారైంది. అడుగడుగునా గుంతలతో నిండి కాలనీ వాసులకు, వాహనదారులకు, నరకాన్ని చూపుతోంది. చిన్నపాటి వర్షానికి కూడా గుంతల్లో నీరు చేరి, ఎక్కడ ఎంత లోతుందో తెలియక, వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. 18వ డివిజన్ సన్ సిటీ నుండి వంకాయ గూడెం అంబేద్కర్ భవనం వరకు సెంటర్ లైటింగ్, డివైడర్ల ఏర్పాటుకు గత వైసిపి ప్రభుత్వం మంగళం పాడేసింది. దీంతో
డివిజన్లో ఆక్రమణ పెరిగిపోయి రహదారికి ఇరువైపులా పంట కాలువలు డ్రైనేజీలను ఆక్రమించుకొని శాశ్వత ఇళ్ళ నిర్మాణాలు ఇటువంటి ప్లాన్ అనుమతులు లేకుండా కొనసాగుతున్నా పట్టించుకునే నాధుడు లేడు. దీంతో డివిజన్ అభివృద్ధి తిరుగమనంలో పయనిస్తోంది. కూటమి ప్రభుత్వంలోనైనా తమ ఇబ్బందులు చిరుతాయని, రోడ్లు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు జరుగుతుందని ఆశించిన డివిజన్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# మొంథా తుఫాను ప్రభావం బలంగా ఉన్నందున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి**



**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 26:** మొంథా తుఫాను ప్రభావం చాలా ఎక్కువగా ఉన్నందున నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ప్రకటన ద్వారా కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె
ఈనెల 28వ తేదీన కాకినాడ సమీపంలో తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసినట్లు తెలిపారు. దీనితో ఆ తుఫాన్ ప్రభావం మన మన్యంలో కూడాఉండే అవకాశం ఉందన్నారు.
ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండి అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాను ముందుస్తు సన్నాహక చర్యలపై సంభంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. తుఫాను ప్రభావం ఉండే అన్ని మండలాల్లో వెంటనే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
అలాగే గ్రామ స్థాయిలోని సిబ్బంది అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. అలాగే నియోజకవర్గం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కోరారు.
తుఫాన్ ప్రభావంతో గంటకు 90 నుండి 100 కి.మీ.ల.వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని, ఈనెల 26వ తేది ఆదివారం నుండి తుఫాను ప్రభావం కనిపిస్తుందని చెప్పారు. అదే సమయంలో మన ప్రాంతంలో పెద్ద పెద్ద కాలువలు వాగులు దాటకుండా ఉండాలన్నారు. మన మన్యంలో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.కాలువలు దాటి బయటకు రావాల్సిన గ్రామాల ప్రజలు ముందస్తుగా తాగునీరు పాలు,కూరగాయలు, కొవ్వొత్తులు వంటి అవసరమైన ఇతర నిత్యవసర వస్తువులు తగినంత మేర అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.
తుఫాను కారణంగా ఎక్కడైనా విద్యుత్ కు అంతరాయం కలిగితే వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తుఫానుసమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
తుఫాన్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ కార్యాలయం చరవాణి నెం...6300781010,8500888143,8985096667 లలో సంప్రదించాలని కోరారు.

## తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచన**



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 26:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంత తుఫాన్ 27 ,28 ,29 తేదీల్లో తీరం దాటి అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరికల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, కూలీలు, సాధారణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాగులు, కాలువలు, పొంగు పొరలే సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. తుఫాను ప్రభావం సమయంలో ఎవరు ప్రమాదాల బారిన పడకుండా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## జగ్గంపేటలో వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 26:** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ జగ్గంపేటలో ఉన్న వసతి గృహాలను ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేట శివారు బాలికల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలించి వంటశాలను తనిఖీ చేశారు. వంట చేస్తున్నప్పుడు పరిశీలించి రుచిని చూశారు. వసతి గృహాల్లో ఉన్న లోటుపాట్లపై అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ , తహసిల్దార్ రమేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రారంభమైన గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు





**ఏలూరు అక్టోబర్ 26 పెన్ పవర్ :** ఏలూరు పడమర వీధి గంగానమ్మ వారి జాతర మహోత్సవానికి ముడుపు కట్టే తొలిఘట్టాన్ని ఆదివారం స్థానిక వంగాయగూడెం సెంటర్‌లోశ్రీఆదిమహాలక్ష్మమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో ఆ ప్రాంతంలో జాతర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగాఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ 150ఏళ్ళ ఘన చరిత్ర కలిగిన హేలాపురి నగరంలో పడమర వీధి జాతర తొలినుండీ ప్రత్యేకంగా నిలుస్తూ వస్తోందన్నారు. నగరంలో ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో జాతరలను నిర్వహించుకోవచ్చునని అన్నారు. దక్షిణపు వీధి స్థానికుల కోర్కె మేరకు ఆ ప్రాంతంలో కూడా జాతర నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే జాతర్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాతర కమిటీల సభ్యులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈ విషయంలో అందర్నీ కలుపుకుంటూ కమిటీ సభ్యులు ముందుకెళ్ళాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి బడేటి రేణుక, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులు చల్లా సత్య వరప్రసాద్ (కంప్యూటర్ ప్రసాద్), బెల్లపు కొండ కిషోర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, పడమర వీధి జాతర కమిటీ గౌరవాధ్యక్షులు చోడే వెంకటరత్నం, అధ్యక్షులు చోడే బాలు, ప్రధాన కార్యదర్శి మధ్యాహ్నపు రామకృష్ణదాసు, కోశాధికారి బత్తుల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు, కార్పొరేటర్లు, పలువురు కూటమి పార్టీల నాయకులు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ ఎస్సై సారు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 26బీ** జాతీయ రహదారి 516 డి పై గోతులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని నివారించడానికి సదును చేయించినట్లు జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ తెలిపారు .ఆదివారం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వద్ద గోతులను పూడ్చారు. జాతీయ రహదారిపై గోతులు ఉండడంతో అందులో వర్షపు నీరు చేరి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అని అన్నారు. రాబోయే మొంత తుఫాను వలన గోతులు పడకొండ జెసిబి సహాయంతో సదును చేయించినట్లు తెలిపారు. ప్రయాణికులు, ఆటో వాలాలు, లారీ డ్రైవర్లు శభాష్ ఎస్సై సారు అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు.

# ఎమ్మెల్యేల భేటీ




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,అక్టోబర్ 26:** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నీ బర్రింకలపాడు లో ఆదివారం ఇంటి వద్ద ,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు కలిశారు .ఎమ్మెల్యే ధర్మరాజుని బాలరాజు సాదరంగా ఆహ్వానించి స్నేహపూర్వకంగా పలకరించారు. ఇరువురు నాయకులు ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యేల తమ నియోజకవర్గాల మధ్య పరస్పర సహకారం కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు ఉన్నారు.

## రాజమండ్రి డివిజన్ అగ్రస్థానంలో గోకవరం ఎల్ఐసీ బ్రాంచ్

★ బ్రాంచి మేనేజర్ డి.వి.సూర్యనారాయణ



**గంగవరం, పెన్ పవర్ అక్టోబర్ 26 :** గోకవరం జీవిత బీమా సంస్థ గోకవరం బ్రాంచి వ్యాపార లక్ష్య సాధన లో రాజమండ్రి డివిజన్‌లో ప్రథమ స్థానంలో నిలించిందని బ్రాంచి మేనేజర్ డి.వి. సూర్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక ఎల్ఐసీ పాలసీదారుల సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. గోకవరం బ్రాంచ్ పరిధిలో గోకవరం, కోరుకొండ, ఏలేశ్వరం మండలలతో పాటు ఏజన్సీ ఏడు మండలాల్లో ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. పాలసీల సేకరణ, గోకవరం బ్రాంచి రాజమండ్రి డివిజన్‌లో అగ్రస్థానంలో ఉందన్నారు. డెత్ క్లైమ్స్, మెచ్యూర్టీ క్లైమ్స్ సెటిల్‌మెంట్‌లో రాజమండ్రి డివిజన్‌లోనే కాకుండా ఆల్ ఇండియా స్థాయిలో కూడా మంచి స్థానంలో ఉందన్నారు. బ్రాంచిలో 473మంది ఏజెంట్స్ ఉన్నారని,వారి ద్వారా గిరిజన , మైదాన ప్రాంతాల్లో బీమా కార్యక్రమాలు, బీమా సేవలు అందిస్తున్నారన్నారు. నూతన వ్యాపారాభివృద్ధి కి, లక్ష్య సాధనలో గోకవరం బ్రాంచిని అగ్రస్థానంలో నిలుపుతున్నారని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ సాధన లో బ్రాంచి 45శాతం లక్ష్యాన్ని సాధించి రాజమండ్రి డివిజన్‌లో ప్రతమ స్థానం ఉందన్నారు. అనంతరం పాలసీదారుల సేవా కేంద్రంలో సేవలను పరిశీలించారు. ఏజెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ (ఏబిఎం ) విజయకోటేశ్వరరావు, ఏలేశ్వరం ఎస్ఓ బ్రాంచి మేనేజర్ ఎం.వి.ఎస్.రెడ్డి, గంగవరం, అడ్డతీగల , ఏజెంట్లు జయకృష్ణ పట్నాయక్ , వెంకన్నదొర, రామమూర్తి, అప్పారావు తదితుఉ పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్






**ఏలూరు అక్టోబర్ 26 పెన్ పవర్:** సర్వేంద్రియాల లో కళ్ళు ప్రధానమైనవి అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఈదర సుబ్బమ్మదేవి ప్రభుత్వ పాఠశాలలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య పరీక్షల వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,మొబైల్ ఫోన్ల వాడకంతో పిల్లల్లో కంటి సమస్యలు వస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు చిన్నారులను స్మార్ట్ ఫోన్ల కు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ సేవలు అభినందనందించారు. కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరిగిన తర్వాత పిల్లలలో కంటి సమస్యలు పెరిగాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షల నిర్వహించి సమస్యలు ఉన్నవారికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేపట్టిన సానా సతీష్ బాబు ఫౌండేషన్ కు అభినందనలు
తెలిపారు. డబ్బు, అధికారం ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాలు చేయటం అందరివల్లా కాదు, దానికి ఎంతో పెద్ద మనసు ఉండాలన్నారు. ఈ పాఠశాలల్లోని పిల్లలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జన్మదిన వేడుకలు

* బిసిటీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, ప్రభుత్వ ఆసుపత్రికి 4 వీల్ చైర్లు అందచేత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26:**తన జన్మదినోత్సవ సందర్భంగా సమాజానికి స్ఫూర్తిగా నిలిచేలా సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. . ఎమ్మెల్యే పదవిని ఒక బాధ్యత గా నిర్వహిస్తున్నని ఆయన అన్నారు. తిలక్ రోడ్డులోని తన నివాసం వద్ద ఆదివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ (బిసిటీ) తరపున 11 మందికి విద్య పరంగా, వైద్యం నిమిత్తం రూ. 70 వేలు, ముగ్గురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి 4 వీల్ చైర్లు అందజేశారు. 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నగర టీడీపీ శాఖ ఆధ్వర్యంలో 1,000 మంది మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, ఐక్యత గా పని చేస్తున్నాయన్నారు. తమ కుటుంబం మీద ఆదరాభిమానంతో నాలుగు పర్యాయలుగా ప్రజలు పదవులు కట్టబెడుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు. . తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా 43 , 44 డివిజన్ల ప్రజలకు ఉపయోగపడేలా మల్లికార్జున నగర్లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ఇంత వరకు సిటీ నియోజక వర్గంలో రూ.3 కోట్ల వరకు సీఎం సహాయ నిధి చెక్కులు అందచేశామని చెప్పారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు

# శాటి లైట్ సిటీ గ్రామంలో మాజీ మంత్రి

చెల్లుబోయిన ఆధ్వర్యంలో రచ్చ బండ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,** అక్టోబర్ రాజమండ్రి రూరల్ మండలం, స్థానిక శాటిలైట్ సిటీ గ్రామంలో ఆదివారం రచ్చబండ , కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు జగన్ పథకాలను కొనసాగిస్తానని జగన్ కన్నా ఎక్కువ పథకాలు ప్రజలకు అందిస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటన్నిటిని విస్మరించరన్నారు. రేషన్ బియ్యం మొదలు కల్తీ మద్యం ,ఇసుక దందా గ్రావేల్ రాష్ట్రాన్ని అనేక విధాలుగా దోచుకుంటున్నారని ధ్వజమేత్తారు. సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి శాటిలైట్ సిటీ గ్రామాన్ని దత్తత తీసుకున్నానని ఎన్నో సందర్భాల్లో ప్రగల్బాలు పలికారని, కానీ ఈరోజుకి

ఇక్కడ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. శానిటేషన్ తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని, ఈ దుస్థితిని గోరంట్ల కు కనబడట్లేదా అని ప్రశ్నించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి నక్క శ్రీ నగేష్, గ్రామ నాయకులు బొమ్మి శ్రీను,బత్తిన అప్పారావు,పుచ్చ గోవింద్ రెడ్డి,రు%శీ%కాని రవి,మేగడ గంగాధర్,గొర్రెల రమణ,
రూంకాని రమణమ్మ,దత్త సాయి, కొమిరిశెట్టి ధనమ్మ,రాజేశ్వరి,సఫారి నాయుడు,పుచ్చ ప్రసన్న కుమార్ రెడ్డి,గెడ్డం శ్రీను,పొట్నూరి ప్రతాప్ బొప్పన సుబ్బారావు,పెయ్యల రాజేష్,రుకియా సయ్యద్, యేసు,కరుకు ఇమ్మానియేల్,ఆచంట కళ్యాణ్,చిచ్చర చంటి,కడలి రాంబాబు,బండి వెంకటరావు, రేలంగి సత్యనారాయణ,వేముల ఏసుబాబు, కొల్లి నానీ, ప్రభు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# నల్లదిబ్బ రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు ఏలూరు అక్టోబర్ 26 పెన్ పవర్ :** స్థానిక వన్ టౌన్ 1%డ%2 డివిజన్లో పరిధిలో నల్లదిబ్బ, సాయి నగర్ ఏరియాలోని రోడ్లను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ శనివారం పరిశీలించారు.రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఎంపీ.బీటీ రోడ్డు నిర్మాణానికి అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.?ఆధ్వానంగా మారిన నల్లదిబ్బ- సాయినగర్ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి)తో కలిసి శనివారం సాయంత్రం ఈ రోడ్డును పరిశీలించారు.రూ.50 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు కూడా తయారు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అప్పలనాయుడు, ఈ దా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# శారీరక ,మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం : మంత్రి కందుల

## రాజమండ్రి కార్పొరేట్ కప్ 2025 - సీజన్ 3 టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్






**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 26 :**క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుడ్యానికి దోహదప డతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమండ్రి జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న క్రికెట్ గ్రౌండ్స్ లో టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజమండ్రి కార్పొరేట్ కప్ 2025 – సీజన్ 3 టోర్నమెంట్ ను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని సంస్థలు పెద్ద టోర్నమెంట్లు నిర్వహించి కనుమరు గవుతాయి, అయితే బాలాజీ ప్రతి ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయ మన్నారు. గతంలో జాతీయ స్థాయిలో సుంకర స్వామి నాయుడు, పోతుల వీరభద్రరావు, చాముండేశ్వరి నాథ్ తదితర క్రీడాకారులు రాణించారని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ నియోజకవర్గం కు ఒక స్టేడియం నిర్మించాలని కృషి చేస్తున్నామన్నారు. . టోర్నమెంట్ స్పాన్సర్ ప్రముఖ సినిమా ప్రొడ్యూసర్, సోనస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో జేమ్స్ వాట్స్ కొమ్ము మాట్లాడుతూ, వచ్చే టోర్నమెంట్లో రాజకీయ నాయకులు, డాక్టర్స్, విలేకరులతో టీమ్ లు ఏర్పాటు చేసి నిర్వహించాలని సూచించారు. టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ శని, ఆదివారాల్లో జరుగుతుందని, గత ఏడాది 8 టీములు పాల్గొంటే, ఈ ఏడాది 15 టీములు పాల్గొంటున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ చెంచు రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు వై. శ్రీనివాస్ , గురునాథం,డాక్టర్ కృష్ణ తేజ,సాయి, కొండవీటి ప్రభాకర్, జామి సత్యనా రాయణ,బాలాజీ, సాయి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపర్తి లో వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 26:** మండల పరిధి లింగంపర్తి గ్రామంలో వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసముగా కార్తీకమాసం ప్రతీతి. ఈ నేపథ్యంలో లింగంపర్తి శివాలయంలో విష్ణువుకి ఇష్టమైన ఉసిరి చెట్టును భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం సకుటుంబ పరివారంగా , బంధుమిత్రులతో సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలాలకు చెందిన బ్రాహ్మణ సంఘాల కుటుంబ సభ్యులు తరలివచ్చి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 1000 మంది సహపక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు చెన్నాప్రగడ సత్య గాంధీ, సంఘ అధ్యక్షుడు అవసరాల కిషోర్, ఉపాధ్యక్షుడు ఓలేటి చంటి బాబు, కార్యదర్శి శేఖర్ మాస్టర్, లింగంపల్లి సిద్ధాంతి, గౌరవ అధ్యక్షులు గాధావరుల సూర్యనారాయణమూర్తి, నరసింహమూర్తి, రమణమూర్తి, కిర్లంపూడి సంఘ సభ్యులు రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవీచౌక్ అమ్మవారి అన్న సమారాధనకు కంబాల 4 లక్షల 6 వేల రూపాయలు విరాళం



**గోకవరం, పెన్ పవర్,అక్టోబర్ 26:** గోకవరం దేవిచౌక్ శ్రీకనకదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని, ఇటీవల నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం నిమిత్తం ఆదివారం కమిటీ సభ్యులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 4 లక్షల 6 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవిచౌక్ కనకదుర్గమ్మ నూతన రథం తయారీకి 50 లక్షలు రూపాయలు, ఆలయం వద్ద ఇటీవలే నిర్వహించిన నవరాత్రి మహోత్సవాల లైటింగ్ కు 10 లక్షలు, అలాగే హెూమాలు, పూజలకు 5 లక్షల రూపాయలు, ఎల్ఈడీ స్క్రీన్లు లకు 6 లక్షలు, బహుమతులకు 2 లక్షలు రూపాయలు, దాదాపు కనక దుర్గమ్మవారికి 80 లక్షలు రూపాయలు వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించిన అన్న సమారాధనలో లోటుపాట్లు ఏమైనా ఉంటే తాను భరిస్తానని ప్రకటించానని, దీనిలో భాగంగా 4 లక్షల 6 వేల రూపాయలు లోటు వచ్చిందని కమిటీ సభ్యులు తెలపగా 2 లక్షల యాభై వేలు నగదు, లక్ష యాభై ఆరు వేలు రూపాయలు చెక్ మొత్తం 4 లక్షల 6 వేలు రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలలో ప్రమేయం ఉండరాదని రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26** జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు, రిఫ్ రాఫ్ బ్యాచ్ సభ్యులకు ఆదివారం క్వారీ మార్కెట్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 48 మంది రౌడీ షీటరులు, 8 మంది రిఫ్ రాఫ్ బ్యాచ్ సభ్యులకు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, నగరంలోను, పరిసర ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక సివిల్, క్రిమినల్ కార్యక్రమాల్లోను ఎవరికి ప్రమేయం ఉండరాదన్నారు . నగర శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించరాదని, సత్ప్రవర్తనతో మెలగాలని పోలీస్ అధికారులుకోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎన్ డి పి ఎస్ టీం ఇన్స్పెక్టర్ డిస్టిక్ వై. రాంబాబు , త్రీటౌన్ ఇన్స్పెక్టర్ వి. అప్పారావు , సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు జన్మదిన శుభాకాంక్షలు...

## రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 26:** రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదివారం ఉదయం మధురపూడి విమానాశ్రయం వీఐపీ గెస్ట్ హౌస్ లో వాసు కు చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వికాస్ ఫార్మసీ కళాశాలలో టీకా మందు శిక్షణ...





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 26:** బూరుగుపూడి వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫార్మాసిస్ట్ టీకా మందు శిక్షణ కార్యక్రమ

## కళాశాలలో ఫార్మాసిస్ట్ టీకా మందు..

నిర్వహించారు. ఆదివారం ఉదయం ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ వాక్సినేషన్ ప్రాజెక్ట్ అధికార ప్రతినిధులు డాక్టర్ రాజవైద్య గోవా కమ్యూనిటీ ఫార్మాసిస్ట్ మరియు మానసి జోషి ,క్లినికల్ ఫార్మసీ టీచర్ ప్రాక్టీషనర్ వాక్సినేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మరియు బోధకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. భారతదేశంలో ఈ శిక్షణ ప్రథమంగా వికాస్ ఫార్మసీ కళాశాలలో ప్రారంభమైనది.

గత ఐదు సంవత్సరాల నుండి డాక్టర్ టి .వి. నారాయణ సౌత్ ఈస్ట్ ఏసియన్ అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ, ప్రెసిడెంట్, అంతర్జాతీయ ఫార్మసీ సదస్సు అధ్యక్షులుతో పలుమార్లు జరిపిన చర్చలు, కృషి ఫలితంగా ఈ కార్యక్రమాన్ని భారతదేశానికి అధికారికంగా మంజూరు చేయించారు. శిక్షణ తీసుకున్న ఫార్మసిస్టులు,డాక్టర్లు మరియు నర్సుల పర్యవేక్షణలో వాక్సినేషన్ చేయుటకు అర్హత పొందెదరు. డాక్టర్లకు పేషెంట్లకు మధ్య ఉన్నటువంటి ఆంతర్యాన్ని వీరు భర్తీ చేయగలరు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తన్నీరు చిన్న సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ టివి. నారాయణ,సెక్రటరీ డా. భరత్ వికాస్, ప్రిన్సిపల్ డా. జి. సుమలత,వైస్ ప్రిన్సిపల్స్ డా. స్. మురళీధర్ పి. వాసుబాబుడా వి. సతీష్కుమార్,డా. మాధురి శ్రీకర్, వెంకట కుమారి,డా వి. దోషి,జి. శశికర్ మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి శిక్షణ పొందిన వారికి యోగ్యత పత్రాలను డా. రాజ్ వైద్య,డా. మానసి దోషి,ప్రధానం చేశారు.

# మొంథా తుపాను పట్ల ప్రతీ అధికారి అప్రమత్తంగా ఉండాలి





**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్26:**మొంథా తుపాను పట్ల ప్రతీ అధికారి అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను గమనిస్తూ వెంటనే సమాచారం అందించాలని డీఆర్డీఏ పీడీ, పి. గన్నవరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి జయచంద్రగాంధీ. జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకధికారి బోసుబాబులు అన్నారు. అంబాజీపేట ఎం. పిడివో కార్యాలయంలో మండల అధికారులతో ఆదివారం తుపాన్ పై తీసుకోవల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుపాను తీరం దాటేంతవరకు మండల అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్, తాగు నీరు ఇబ్బందిలేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న అధికారులను సమన్వయం చేసుకుని విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. తుఫాను పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగు జాగ్రత్తలు ముందుగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ బి. చినబాబు, ఎంపీడీఓ బి. మమత, డిప్యూటీ ఎంపీడీఓ కె. శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సమైక్య స్ఫూర్తికి విరుద్ధమైన వ్యవసాయ ప్రణాళికను మోదీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి



- నవంబర్ 5 నుంచి 12 వరకు అన్ని జిల్లాల్లో ఆందోళనలు
- ఏఐ కె ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు పి. టాన్యా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26** భారత సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని మోడీ దేశంలో కొత్తగా ధన ,ధాన్య, కృషి యోజన పేరుతో బూటకపు వ్యవసాయ ప్రణాళికను తీసుకు రావడం రైతాంగానికి నష్టదాయకమని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐ కె ఎం ఎస్) జాతీయ అధ్యక్షులు పి. టాన్యా అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు టీ. ప్రకాష్ అధ్యక్షతన శని ,ఆదివారాల్లో రెండు రోజులపాటు స్థానిక మావో భవనంలో జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు పి. టాన్యా మాట్లాడుతూ, కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా అమలు చేస్తోందని, అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కార్మిక , వ్యవసాయ రంగాల్లో ఇంతవరకు అమలు జరుగుతున్న 36 కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల పథకాలను రద్దు చేసి ఒకే ఒక ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పేరుతో వ్యవసాయ ప్రణాళికను తీసుకు రావడం భారత రైతాంగానికి నష్టం అన్నారు.

ఆదివాసీ ప్రాంతాల్లోని సహజ వనరు లను, ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులపై దాడులు చేస్తుందని దుయ్య బట్టారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసి, మావోయి స్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని టాన్యా డిమాండ్ చేశారు.

ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టీ. ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. గని రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు వేలాది ఎకరాల భూములను కారుచౌకగా కట్టబెట్టడుతుందని ఆరోపించారు. పర్యావరణాన్ని, ప్రజల జీవితాలను ధ్వంసం చేసే రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు, తుపాన్లు కారణంగా పంటలు నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పంటలు దెబ్బతిన్న రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని, వరి, ప్రత్తి, మొక్కజొన్న, మిర్చి, పొగాకు పంటలకు మద్దతు ధరలతో కొనుగోలు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు, అన్నదాత సుఖీభవ పథకం నిధులు ఇవ్వాలని తీర్మానించారు. ఇవే డిమాండ్లతో నవంబర్ 5 నుంచి 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళనలు, ధర్నాలు నిర్వహించాలని ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ సమా వేశంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. గనిరాజు, రాష్ట్ర ఉపాధ్య క్షులు కె. దూలయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. కూర్మారావు, కోశాధికారి వి. చిట్టిబాబు రాష్ట్ర నాయకులు కె. బాలు దొర, బాల్ రెడ్డి, ఎన్. పోతురాజు, బాల సుందరం తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఐలాండ్ వాసులను సురక్షితంగా తరలించిన జిల్లా యంత్రాంగం







**కాకినాడ, అక్టోబర్ 26 పెన్ పవర్:**'మంథా' తుఫాను ప్రభావం నేపథ్యంలో హోప్ ఐలాండ్ ప్రాంతం ప్రమాదస్థాయిలో ఉండటం వల్ల, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెవెన్యూ, పోలీస్, మత్స్యశాఖ, పోర్ట్ శాఖలు సంయుక్తంగా ముందస్తు చర్యలు చేపట్టాయి. ఈ రోజు ఉదయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరు బోట్ల ద్వారా సుమారు 110 మందిని హోప్ ఐలాండ్ నుంచి సురక్షిత ప్రాంతమైన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని హోప్ ఐలాండ్ కాలనీలోకి తరలించారు. తమను సమయానికి రక్షించి సురక్షితంగా ఆశ్రయ కేంద్రాలకు తీసుకువెళ్లిన జిల్లా యంత్రాంగానికి హోప్ ఐలాండ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. తుఫాను నేపథ్యంలో తీరప్రాంత ప్రజల రక్షణ కోసం అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# సాయి శంకర్ నేత్రాలయం ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం.

- అంధత్వ నివారణే లక్ష్యంగా శ్రీ సూర్య కంటి ఆసుపత్రి పనిచేస్తుంది: ఫౌండర్ రామ్ ప్రకాష్.






**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 26:** పట్టణంలో సాయి శంకర్ నేత్రాలయ ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథి అమ్మ హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి దేవి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కాకినాడకు చెందిన శ్రీ సూర్య కంటి ఆస్పత్రి, ఏ ఎల్ ఐ ఫౌండేషన్ సహకారంతో నిర్వహింపబడిన వైద్య శిబిరంలో శ్రీ సూర్య కంటి ఆసుపత్రి ఫౌండర్ రాంప్రకాష్ సహాయ సహకారాలతో సూర్య హాస్పిటల్ డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు,సూర్య హాస్పిటల్ ఫౌండర్ రాంప్రకాష్ లు మాట్లాడుతూ అంధత్వ నివారణే లక్ష్యంగా శ్రీ సూర్య హాస్పిటల్ పనిచేస్తుంది అన్నారు. ప్రపంచస్థాయి ఆధునిక టెక్నాలజీతో ఏలేశ్వరం ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరమైన కంటి దోషాలు గల వారిని కాకినాడ శ్రీ సూర్య కంటి ఆస్పత్రిలో వైద్యం అందిస్తాం అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో కళ్ళజోళు ్ళ అవసరమైన వారికి లయిన్స్ క్లబ్ తరపున ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య హాస్పిటల్ ఆపరేషన్ హెడ్ శేషు సుబ్రమణ్యం,డాక్టర్ శివ,లయన్స్ క్లబ్ సభ్యులు అలమండ దుర్గాప్రసాద్,జ్యోతుల శ్రీనివాస్,ఊర రాజబాబు, గొల్లపూడి గణేష్,టి. రాము, ప్రజలు పాల్గొన్నారు.

# మంథా తుఫాన్ కు ముందస్తు చర్యలు తీసుకోవాలి

- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు విజ్ఞప్తి



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 26** :రాబోయే తీవ్ర 'మంథా' తుఫాను నేపథ్యంలో, కాకినాడ ప్రజల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ, శనివారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు అధికారికంగా లేఖ పంపించారు. వాతా వరణ శాఖ హెచ్చరికల ప్రకారం అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం తుఫాను కాకినాడ తీరం దాటే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే చర్యలను వెంటనే చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేఖలో పొందుపరిచిన ముఖ్య సూచనలు:తీరప్రాంత ప్రజల తరలింపు: లోతట్టు మరియు ప్రమాద ప్రాంతాల ప్రజలను సురక్షిత స్థానాలకు తక్షణమే తరలించాలి. విద్యుత్, సమాచార సేవలు నిరంతరాయంగా: అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఆశ్రయాలు సరఫరాల సిద్ధం: ఆహార, తాగునీరు, వైద్య సేవలు, భద్రతా షెల్టర్లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి. సమన్వయ చర్యలు: పోలీసులు, వైద్య, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలి. తన కక్ష్య 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్న సతీష్ బాబు, తుఫాను వలన ప్రభావితులకు తమ బృందం నిరంతర సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లా పరిపాలనతో కలిసి అవసరమైన రక్షణ, సహాయ చర్యల్లో పనిచేయడానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. అత్యవసర సహాయక నంబర్లు:?? 0884 %- 297 3555

??% 96666 22227ప్రజలు భయపడవద్దని, అవగాహనతో స్థానిక అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన అభ్యర్థించారు.

# పార్టీ కార్యకర్త అప్పారావుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయం



**కాజులూరు, అక్టోబర్ 26 ,పెన్ పవర్:**కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పెంకే అప్పారావు గుండె సంబంధిత సమస్యతో కాకినాడ క్యాపిటల్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి అప్పారావును పరామర్శించారు. అప్పారావు ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో సమగ్రంగా తెలుసుకున్న మంత్రి, వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమని, చికిత్సలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని, అవసరమైతే పూర్తి సహకారంతో అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్శనలో ఆర్యవటం పీఏసీ ఎస్ చైర్మన్ కోట తాతబ్బాయి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుతం అప్పారావు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నారు.

## టిడిపి మండలఅధ్యక్షులకు ఘనంగా సన్మానం

- జనసేన మండలఅధ్యక్షులు ఎం.సాయికృష్ణ,
- టిడిపిపార్టీ మండలనాయకులు కార్యకర్తలు






**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.26** రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్,మిర్యాల శిరీషదేవి ఆదేశాల మేరకు మైనారిటీ సెల్ మండల అధ్యక్షులుగా ఎస్.కె పులి ప్రధాన కార్యదర్శి ఎండిరహీం,మండల ఎస్. టి.సెల్ అధ్యక్షులుగా మడకం రాజు,కార్యదర్శిగా పాయం భాస్కరరావు,లను ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా టిడిపిమండల అధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,మాట్లాడు తూ మండలంలోని టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా ఉండి కూటమి ప్రభుత్వంపార్టీ బలోపేతానికి కృషి చేయాలని,కోరారు.అనంతరంజనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,జనసేన పార్టీ కార్యదర్శి బాగుల అంజన్,రావు,జనసేన పార్టీ వీర మహిళ బాగుల ప్రమీలరాణి,సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు,యూత్,కార్యదర్శి పవన్,జనసేన సైనికులు ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,ను మర్యాదపూ ర్వకంగా,కలిసిశుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతోఘ నంగా సన్మానించారు.ఈకార్యక్ర మంలో టిడిపిమండల అధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్ జడ్పిటిసి వాళ్ల రంగారె డ్డి,ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వరరెడ్డి,సొసైటీ అధ్యక్షులు గొం ది చంద్రయ్య,పాయం రామారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య దర్శి సవలం రాజేంద్రప్రసాద్,ముత్యాల సిద్ధు,ముత్యాల చంద్రశేఖర్,మామిడిరాజు,గోలి సత్తిబాబు,రాములు,గొర్రె కృష్ణయ్య,కారంసుబ్బయ్య,టిడిపిపార్టీ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను హెచ్చరికలతో తాళ్లరేవు మండలంలో కీలక సమన్వయ సమావేశం





**తాళ్లరేవు/కాకినాడ ,అక్టోబర్ 26 పెన్ పవర్:**'మంథా' తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలను పర్యవేక్షించేందు కు తాళ్లరేవు తహసీల్దార్ కార్యాలయంలో ఈరోజు మండల స్థాయి మరియు గ్రామ స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కలెక్టర్ భారతి ఈ సమావేశానికి హాజరై తీరప్రాంతాల్లో జాగ్రత్తలు, తరలింపు చర్యలు, సహాయక కేంద్రాల ఏర్పాటు మొదలైన అంశాలపై సూచనలు చేశారు.తాళ్లరేవు తహసీల్దార్ పితాని త్రినాథరావు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో రెవెన్యూ, పోలీసు,మత్స్య, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణకు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. అత్య వసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సాయం అందేలా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





### 200 మందికి వైద్య సేవలు

**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 26:** రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ అధ్వర్యంలో సిరిగిందలపాడు లో రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో వద్ద ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పోతుల రామారావు,

డాక్టర్ రాయుడు శ్రీనివాస్ డాక్టర్ స్. సంపత్ కుమార్, డాక్టర్ ఉమా మహేష్ సుమారు 200 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.అవసరం అయిన వారికి 55 మందికి రక్తపరీక్షలు, 10 మందికి థైరాయిడ్ పరీక్షలు 6

ఇ.సి.జి లు , 8

మందికి ఎక్స్ రే, లు , 18

,మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు .రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ ఇన్చార్జి స్వామి లోకమయానంద మాట్లాడుతూ వివేకానందజీ చెప్పినట్లు శివజ్ఞానే జీవసేవ ప్రతి రోగిలో ఉన్న శివునికి సేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో రామక్రిష్ణ మిషన్ గత 4 దశాబ్దాలుగా ఏజెన్సీలో మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరంములతో పాటు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుంది. డాక్టరు పోతుల రామారావు ప్రముఖ గుండె వైద్యనిపుణులు మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం రోగులు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు, మందులు వాడటం తో పాటు శారీరక శ్రమ (నడక , యోగా, ధ్యానం వంటి పాటించాలని , ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకొని సంతోషకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు .

రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్యశిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంధి , రామక్రిష్ణ మిషన్ వైద్య సేవల సమన్వయ కర్త కానుమొను శ్రీనివాస్,వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.

## వాడపల్లిలో భక్తుల రద్దీ కార్తీకమాసంలో విశ్వేశ్వర, వెంకటేశ్వర స్వామి వారి దర్శనం







**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 26:**కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ, పద్మావతి తాయారు సన్నిధిలో కొలువై యున్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దర్శనార్థం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు అన్నపూర్ణాదేవి, విశ్వేశ్వర స్వామిలను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ వసంత మండపంలో స్వామి వారి అష్టోత్తర నామార్చన, శాంతి కల్యాణ మహోత్సవాలు భక్తి పరవశంగా నిర్వహించబడ్డాయి. వేలాదిగా విచ్చేసిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిరసంలో మునిగిపోయారు.

ఈ సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైల్ ఎస్పీ శ్రీ శ్రీరామ రాహుల్ గారు సతీమణి సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్.ఎస్. చక్రధర్ రావు గారు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 26:**మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం పరిధిలోని ఏలేరు కాలువ వెంబడి గత వరదల వల్ల పడిన గండ్ల ప్రదేశాలను, ముక్కొల్లు బెడ్ రెగ్యులేటర్ ను, రాజుపాలెం గ్రామంలో ఉన్న ఏలేరు వంతెనను, వీరవరం, రామకృష్ణపురం గ్రామాలలో ఏలేరు పరివాహక ప్రాంతాలను ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి,తహసీల్దార్ జె చిరంజీవి, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ, పలువురు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఏలేరు గట్ల పటిష్టతకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ రాబోయే వరద విపత్తుని ఎదుర్కోవడానికి నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది తోపాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిద్ధంగా ఉండటమే కాకుండా, రైతులకు ప్రజలకు అండగా ఉండాలన్నారు.ఏలేరు కాలువ ముంపు ప్రదేశాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రైతులు పంటలు నష్టపోకుండా పలు సలహాలు సూచనలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు,మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతులు రాంబాబు,గొడే దొరబాబు,మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆకుల సురేష్,రివెన్యూ సిబ్బంది, నీటిపారుదల శాఖ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కడియపులంక పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు

గత సర్పంచ్ హయాంలో జరిగిన రూ. 65 లక్షల అవినీతిపై ప్రభుత్వ అధికారులు చర్యలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26**

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియపులంక గ్రామపంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలో జరిగిన అవినీతి ,అక్రమాలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. 20 21,- 2021- 2022, 2022-2023 మూడు సంవత్సరాల్లో మార్గాని అమ్మాణి సర్పంచ్ గా వ్యవహరించారు. ఆమె హయంలో అప్పటి కార్యదర్శిలు గా పనిచేసిన విజయ్ రాజు, కె వి ఎన్ఎస్ రాజశేఖర్ లు, సర్పంచ్ అమ్మాణి తో కలిసి పై మూడు సంవత్సరాల్లో పంచాయతీకి వచ్చిన ఆస్తి పన్నులు రూ .65 లక్షల 40 వేల రూపాయల మేర అక్రమాలు జరిగాయని పంచాయతీ అధికారులు విచారణలో గుర్తించడం జరిగింది. పై మూడు సంవత్సరాల పంచాయతీ అన్ని రికార్డులను విచారణ అధికారులు పరిశీలించి కార్యదర్శి విజయరాజు రూ .55 లక్షలు, రాజశేఖర్ పది లక్షల రూపాయలు , అప్పటి సర్పంచ్ అమ్మాణి ప్రోత్సాహంతోనే అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించడం జరిగింది. ఇటీవల సర్పంచ్ అమ్మాణి మృతి చెందడంతో ఆమె స్థానంలో ఉపసర్పంచి రాంజీ ఇన్చార్జి సర్పంచిగా వ్యవహరిస్తున్నారు.

## జంబుపట్నం గ్రామంలో29వ తేదీన భారీ స్థాయిలో అయ్యప్ప స్వామి పడిపూజ..

అడపా సురేష్, నాగ శేషగిరి ఆధ్వర్యంలో

**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 26:** కోరుకొండ మండలం జంబుపట్నం గ్రామంలో 29వ తారీఖున బుధవారం భారీ స్థాయిలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నాగ శేషగిరి, అడపా సురేష్ 18వ పడి శబరిమల యాత్ర సందర్భంగా వాడ్రేవు శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం దీక్షితుల రామకృష్ణ శాస్త్రి మంత్రోచరణాలతో స్వామివారికి మహాలక్ష్మి గణపతి హెూమం, గణపతి ఉభయ దేవేరులతో సుబ్రమణ్యేశ్వర స్వామి అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాల కవడి, పన్నీరు కావడి, ఉయ్యాల,స్వాముల పడిపూజ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన స్వాములకు భిక్ష అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం చూసేందుకు కోరుకొండ మండలంలో ఉన్న స్వాములు అందరికీ ఇదే ఆహ్వానమని ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొనవలసిన వారు అయ్యప్ప భక్తులు రెండు రోజులు ముందుగా తెలియజేయవలసిందిగా కోరారు.



# ప్రతి ఒక్కరూ నిరంతరం ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలి.

## -మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ .





**కిర్లంపూడి, పెన్ పవర్ అక్టోబర్ 26:** ప్రతి ఒక్కరూ నిరంతరం ఆధ్యాత్మిక జీవితం గడపాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో శ్రీ సత్య సాయి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు.లోక కళ్యాణార్థం, ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఆధ్యాత్మికంగా వర్ధిల్లాలనే లక్ష్యంతో ఆదివారం రామచంద్రపురం గ్రామం లో తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్ర వేదాధ్యయన సమన్వయకర్త డాక్టర్ కొరారు సాయి శ్రీ హరిప్రసాద్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, బాబా చిత్రపటంతో మహానగర సంకీర్తన, ప్రశాంతి పథకావిష్కరణ, గోపూజ లింగమూర్తికి పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ భక్తులలో పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి కలగజేయాలని, దైవనామస్మరణతో నిరంతరం ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలనే ధ్యేయంతో కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ప్రతి చోట ఇటువంటి కార్యక్రమాలు జరిగితేనే హిందూ, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంతో పాటు భావితారాలకు ఆధ్యాత్మిక సంపదను అందించే వాళ్ళమవుతామన్నారు.దీని బాధ్యత తల్లిదండ్రులే చేపట్టాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న 2000 మంది భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చిట్టిబాబు, జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి సాయి చందు, రామచంద్రపురం ఎంపీటీసీ బండారు ప్రసాద్,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను జనసేన పార్టీ మండల అధ్యక్షులు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తుమ్మలపల్లి చిట్టి కామేశ్వరి, విద్యావిభాగ,సేవాదళ్,యువజన విభాగ సమన్వయకర్తలు, శ్రీ సత్య సాయి సేవా సమితి,భజన మండలిల కన్వీనర్లు, సేవాదళ్ సభ్యులు,.తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ









**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 26:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేయించి యున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి కార్తీక మాసం ప్రారంభంతో భక్తులు పోటెత్తుతున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానాన్ని భుజించి భక్తులు ధన్యులయ్యామంటూ ఆనందం వ్యక్తం చేశారు.

విశాఖపట్నం జిల్లా దువ్వాడకు చెందిన ఎస్.రాంబాబు-అరుణా కుమారి దంపతులు శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.5,016 విరాళం అందజేశారు.

అదే విధంగా విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రసాద్ గారు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయ వేదపండితులు అవధాని వేదాశీర్వచనం నిర్వహించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అతిథులకు అందజేశారు.

# న్యాయవాదుల పోటీ రుసుము పై ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా)



### హై కోర్టులో వాజ్యం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 26:**ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సామాన్యులు పోటీచేయకుండా ఖరీదైన ఎన్నికలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అధ్యక్షులు ఎమ్ వి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ లు విమర్శించారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీచేయా లనుకునే అభ్యర్థి రుసుమును 1,25,000/- కు పెంచేసారని, నాన్ రిటర్నబుల్ ఎమౌంట్ గా మార్చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. . ఈ చర్య న్యాయవాదుల భద్రత, సంక్షేమం , భవిష్యత్ పై విఘాతం కలిగిస్తుందన్నారు . అభ్యర్థి రుసుమును రూ.2000 లకు కుదించాలని , పెంచిన 1, 25 ,000 లను రుసుమును రద్దు చేయలని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఎమ్. వి రాజారామ్ , న్యాయవాది మేడా శ్రీనివాస్ ఏపి హై కోర్టులో వాజ్యం దాఖలు చేసారు. పెద్ద మొత్తంలో లక్షల్లో పెట్టుబడి పెట్టి పోటి చేయదలిచిన అభ్యర్థి న్యాయవాదుల సమస్యలకు అండగా నిలిచి న్యాయం చేయలేరని, పెట్టిన పెట్టుబడికి అవినీతి చర్యలకు మార్గం చేసుకుంటరని భావిస్తున్నామన్నారు. విజ్ఞులైన సహచర న్యాయవాదులు ఆలా పోరాటానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. న్యాయ వాదుల భద్రత, సంక్షేమం లక్ష్యంగా "ఆలా" పని చేస్తుందని , వారి సమస్యలపై చట్ట పరమైన సహాయ సహకారలు అంది స్తుందన్నారు. త్వరలో ఆలా అధ్యక్షులు రాజారామ్ సారద్యం లో సమావేశం నిర్వహిస్తామన్నారు. న్యాయవాదుల పై అక్రమ కేసులు పట్ల ఆలా అండగా నిలుస్తుందని , బాధిత న్యాయ వాదికి అంతిమ న్యాయం జరిగే వరకు నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో జరగబోయే భార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోబాలకు తలోగ్గవద్దని విజ్ఞులైన న్యాయవాదులను కోరుచున్నాము.

# ఘనంగా పాపారావు షష్టిపూర్తి వేడుకలు




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 26:**ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీమురళీకఅష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, కాశీ విశాలక్ష్మి కుమారి దంపతుల షష్టిపూర్తి వేడుకలను వారి కుమారుడు మురళీకృష్ణ, కుమార్తె సాహిత్య, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని వారి స్వగృహమునందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన, దీక్షాధారణ పండితులకి వస్త్ర సమర్పణ, అనంతరం ఉగ్ర మృత్యు మండపారాధన, నవగ్రహారాధన షష్టిపూర్తి మహౌత్సవంలో ప్రత్యేక ఆరాధన షష్టి సంవత్సర మండపారాధన, సర్వతో భద్ర మండపారాధన సూర్య నమస్కారములు, రుద్రాభిషేకము, శ్రీ రమా సత్యనారాయణ వ్రతం వంటి వివిధ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే పండితులతో గోపూజ అనంతరం గోదాన కార్యక్రమం, వేద పండిత ఆశీర్వచనంతో పాటుగా బంధు, మిత్ర, ప్రముఖుల ఆశీర్వచనాలు పాపారావు, కాశి విశాలాక్షి కుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు పొందారు. అలాగే ఆహ్వానంతో విచ్చేసిన ప్రతి ఒక్కరికి అన్న సమారాధన భారీ ఎత్తున నిర్వహించారు.

# మొంథా తుఫాన్‌కు సిద్ధమైన కాకినాడ జిల్లా యంత్రాంగం

* తీర మండలాల్లో అధిక ప్రభావం అవకాశం.. ముందస్తు చర్యలకు కలెక్టర్ ఆదేశాలు






**కాకినాడ, అక్టోబర్ 26, పెన్ పవర్:**మొంథా తుఫాన్ ప్రభావం కాకినాడ జిల్లాపై అధికంగా ఉండొచ్చన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ప్రత్యేక అధికారి మైలవరపు కృష్ణ తేజ అధికారులకు స్పష్టం చేశారు.జిల్లా మొంథా తుఫాను ప్రత్యేక అధికారి, రాష్ట్రపంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్‌తో కలిసి, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జిల్లా ఉన్నతాధికారులు, క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముందస్తు ఏర్పాట్లు, క్షేత్రస్థాయి సమన్వయంపై సూచనలు ఇచ్చారు.ప్రధాన సూచనలు:తీర మండలాలు తొండంగి, ఉప్పాడ, తాళ్లరేవు, కాకినాడ రూరల్, నగర ప్రాంతాల్లో అప్రమత్తత పెంపు.హోప్ ఐలాండ్ నివాసుల తరలింపుతో పాటు లోతట్టు, బలహీన ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో ముందస్తు పునరావాస చర్యలు.గరిష్టంగా 100 కిమీ వేగంతో గాలి వీచే అవకాశం%ొ% విద్యుత్ స్తంభాలు,చెట్లు కూలే ప్రమాదం. పునరావాస కేంద్రాల్లో ఆహారం,మంచి నీరు,లైట్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు సిద్ధం.108, 104 వాహనాలు స్టాండ్బైబీ ఆసుపత్రుల్లో ప్రత్యేక డ్యూటీలు.చెట్లు కూలినా, మురుగు ప్రవాహాలు ఆగినా వెంటనే స్పందనకు రంపాలు,జేసీబీ లు సిద్ధం.చౌక దుకాణాల్లో సరుకులు పూర్తిగా నిల్వ.నీరు కలుషితం కాకుండాపరిశుభ్రత చర్యలు.పాఠశాల వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల రక్షణ చర్యలు.పంట నష్టాలు నివారించేందుకు రైతులకు సూచనలు. ప్రమాదం కలిగించే ఫ్లెక్సీలు,హోర్డింగులు తొలగింపు.కాలువ, చెరువుల గట్లను ఇసుక బస్తాలతో బలపరచడం.రైల్వే రక్షణ కోసం పిఠాపురం%-%సామర్లకోట ట్రాక్ వెంట చర్యలు.జిల్లాలో ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే 300 మంది అగ్నిమాపక సిబ్బంది, 50 మంది ఎస్డీఆర్ఎఫ్, 30 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని యాక్షన్‌లోకి దించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో తుఫాను హెచ్చరికలు అందరికీ తెలియజేయాలని, పరిస్థితిని అంచనా వేసి సమయానుకూలంగా క్షేత్ర స్థాయి బృందాలు స్పందించాలని ప్రత్యేక అధికారి మైలవరపు కృష్ణ తేజ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ వెంకట్రావు, మండల ప్రత్యేకాధికారులు,కాకినాడ%-%పెద్దాపురం ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో పునరావాస కేంద్రాల తనిఖీ... సదుపాయాలపై అధికారులు దృష్టి

ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యత: మున్సిపల్ కమిషనర్





**కాకినాడ, అక్టోబర్ 26 పెన్ పవర్:**మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయో లేదో ఆదివారం సాయంత్రం అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ కమిషనర్ కేటీ సుధాకర్ నాయకత్వంలో అర్బన్ తహసీల్దార్ జితేందర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ తదితరులు పర్యటించారు. సందర్శించిన ప్రాంతాలు జగన్నాధపురం తాత్కాలిక పునరావాస కేంద్రం. పరదేశమ్మపేట,నాగరాజు పేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలుతుఫాను తీవ్రత పెరగడం వల్ల తీరగ్రామాల నుంచి తరలించబడే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శుభ్రమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సాయం, విద్యుత్, పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కమిషనర్ సూచించారు.సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, తక్కువ సమయంలో ప్రజలు సురక్షితంగా చేరుకునేలా వాహనాల సదుపాయాలు కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. తుఫాను కారణంగా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించేలా ప్రతి కేంద్రంలో రెస్క్యూ టీమ్‌లు సిద్ధంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.పర్యటనలో వార్డు సిబ్బంది, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కు న్యాయనిర్ణేతగా పాయసం శ్రీనివాసరావు ఎంపిక

కోనసీమ గర్వంగా మారిన క్రీడా నిపుణుడు



**అమలాపురం రూరల్, అక్టోబర్ 26 పెన్ పవర్:**కోనసీమకు చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ న్యాయనిర్ణేత పాయసం శ్రీనివాసరావు మరో అంతర్జాతీయ వేదికపై అంపైర్‌గా సేవలందించే అవకాశం దక్కించుకున్నారు .మంగుళూరు ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు న్యాయనిర్ణేతగా నియమిస్తూ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి అధికారిక ఉత్తర్వులు అందాయి.ఈ టోర్నమెంట్‌కు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బి డబ్ల్యు ఎఫ్), బ్యాడ్మింటన్ ఆసియా అనుమతి ఇచ్చాయి. కర్ణాటక బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారులు పాల్గొననున్నారు.కొంకాపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు ప్రస్తుతం నల్లచెరువు ప్రభుత్వ హైస్కూల్‌లో పీడీగా పనిచేస్తున్నారు. ఆయన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్%-%1 నేషనల్ అంపైర్ గా ఇప్పటికే అనేక జాతీయ-అంతర్జాతీయ మ్యాచ్‌లకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

మంగుళూరు ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నమెంట్ ఈ నెల 28 నుంచి నవంబర్ 2 వరకు మంగుళూరు ఉరవ ఇండోర్ స్టేడియంలో జరుగనుంది.ఈ విజయంపై పాయసం శ్రీనివాసరావును అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మ చౌదరి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బాలు, కోనసీమ అసోసియేషన్ అధ్యక్షులు మెట్ల రమణబాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అల్లాడ శరత్, బీవీసీ విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కోనసీమ ప్రాంత క్రీడాభిమానులకు ఇది గర్వకారణమని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## వైసిపి జాతీయ అధికార ప్రతినిధిగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నియామకం

భరత్ రామ్ ని అభినందించిన నగర మైనార్టీ విభాగం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 26:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి వెను వెంటనే రాజమండ్రి పార్లమెంటరీ సభ్యుడిగా విజయం సాధించి, గత ఐదు సంవత్సరాలు ఎంపీగా పరిపాలనపరంగా పార్టీ పరంగా ప్రజల్లోను , అధిష్టానం వద్ద సమర్థ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎంపీగా , నగర అధ్యక్షుడిగా, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లో ఉంటున్న భరత్ రామ్ సమర్ధతను ,పనితనాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనకు జాతీయస్థాయిలో కీలకమైన పదవిని అప్పజెప్పింది. వైసిపి జాతీయ అధికార ప్రతినిధిగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామకం చేశారు.ఈ సందర్భంగా రాజమండ్రి సిటీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో భరత్ రామ్ వారి కార్యాలయంలో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు. ఎండి. అరిఫుల్లా ఖాన్. సిటి జనరల్ కమిటీ ప్రధాన కార్యదర్శి. ఎండి షబ్బీర్ భాయ్. మైనార్టీ సీనియర్ నాయకులు. మదీనా భాష. అలీ భాయ్. సయ్యద్ బాబులు. ఉస్మాన్. అక్రమ్. సుభాని. సోషల్ యాక్టివిటీ అమీర్ పాషా. శేఖర్. తదితరుల పాల్గొన్నారు.

# వాహనాల రికార్డులు తప్పనిసరి







గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 26:**వాహనాలకు సంబంధించిన రికార్డులను తప్పుని సరిగా ఉండాలని గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. ఆదివారం సాయంత్రం స్థానిక వై జంక్షన్ లో వాహనాలు తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలకు సంబంధించిన రికార్డులను తనిఖీలు చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనదారులు రికార్డులను సక్రమంగా నిర్వహించుకుంటూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాల నడపొద్దని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేపట్ట రాదని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు, త్రిబుల్ రైడ్ ,వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించిన 16 మంది వాహనదారులకు ఈ చలానా జారీ చేసి 13760 రూపాయలు జరిమానాలు విధించారు. ఆయన వెంట గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ హెచ్చరికలతో ఏలేరు ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తం.





గరిష్ట స్థాయికి చేరుకుంటున్న ఏలేరు జలాలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 26:** మొంథా తుఫాన్ హెచ్చరికలతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏలేరు ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఏలేరు జలాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం 86.56 మీటర్ల స్థాయిలో24.11 టీఎంసీల సామర్థ్యం గల ఏలేరు జలాశయంలో 85.50 మీటర్ల స్థాయిలో 21.96 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. తుఫాన్ హెచ్చరికల కేంద్రం అందించిన సమాచారం మేరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భావించిన రాష్ట్ర ప్రభుత్వం జల శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. ఏలేరు జలాశయ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ఒక్కసారిగా ప్రాజెక్ట్ దిగువ ప్రాంతాలకు వరద నీటిని విడుదల చేస్తే ముంపునకు గురవుతాయని భావించి ముందస్తు చర్యల్లో భాగంగా ఏలేరు జలాలను అధికారులు దిగు ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లోస్ 1000 క్యూసెక్కులు మాత్రమే వచ్చి చేరుతున్నప్పటికీ, 3వేల 175 క్యూసెక్కుల ఏలేరు జలాలను దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు.

మూడు దశాబ్దాలుగా ఏలేరు ప్రాజెక్ట్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురికావడంతో ప్రాజెక్టు కు సిబ్బంది కరువై నిర్వహణ శూన్యమైంది. ఏలేరు జలాశయం ఒక అనాథ ప్రాజెక్టుగా తయారైంది. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికలతో చేసేదేమీ లేక ఎమర్జెన్సీ సర్వీస్ కింద పలువురు ఇంజనీర్లను, సిబ్బందిని నియమించారు.

ప్రస్తుతానికి విధులు నిర్వర్తించడానికి ఇద్దరు డి ఈ లను, మరి కొంతమంది సిబ్బందిని తాత్కాలికంగా విధులు అప్పగించారు. రెయింబవళ్ళు స్పిల్ వే రెగ్యులేటర్ వద్ద మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. మిగతా 6 మట్టి గట్ల వద్ద విధులు నిర్వహణ శూన్యమే. పైగా మట్టిగట్లు అన్ని నడవడానికి వీలు లేని విధంగా తుప్పలతో దారులు మూసుకుపోయాయి.

## “మొంథా” తుఫాను: కాకినాడ జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధతలో... ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు



**అమలాపురం రూరల్, అక్టోబర్ 26 పెన్ పవర్:**మొంథా తుఫాను ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కాకినాడ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, 100%-%120 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కోవ డానికి జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం అక్టోబర్ 27, 28, 29 తేదీలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, 28వ తేదీ సాయంత్రం అల్పపీడనం వాయుగుండం కాకినాడ తీరాన్ని దాటే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సముద్రతీరం 34 ఆవాసాల్లో సుమారు 6,000 మంది ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన చెప్పారు.తరలింపులో మానవ వనరులు, పడవలు, సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో అనవసర ప్రయాణాలు వాయిదా వేయాలని, అత్యవసర పరిస్థితుల తప్ప బయటకు రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 15 రోజులలో ప్రసవించవలసిన గర్భిణీ మహిళలను సమీప పీహెచ్సీ, సిహెచ్ కేంద్రాల బర్త్ వెయిటింగ్ హాల్స్‌కి తరలించడం జరుగు తుందని, 428 మంది గర్భిణీలను గుర్తించి రక్షణలో ఉంచారని పేర్కొన్నారు.జిల్లాలో 90 కిమీ ప్రాంతంలో మూడు కిలోమీటర్లకు ఒక ఇంచార్జ్ సిబ్బందిని నియమించి, మరిదీన్ పోలీస్ సమన్వయంతో సర్వే, హెచ్చరిక, సహాయక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బీచ్ ప్రాంతంలో ప్రజలు సంచరించరాదు. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు తీరానికి రప్పించడం, పడవలను ఫిష్ లాండింగ్ కేంద్రాల్లో భద్రపరచ డం జరిగిందని తెలిపారు.తుఫాన్ సహాయక చర్యల కోసం కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితులలో 08856-293104 నంబర్ ద్వారా సహాయం అందిస్తామని వెల్లడించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, విద్యుత్, డ్రైనేజీ, రహదారి, ఫిష్ లాండింగ్ కేంద్రాల సిద్ధత, పునరావాస కేంద్రాల సౌకర్యాలను సమీక్షించినట్లు తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌ఫార్మర్, చెట్లు, ఫ్లెక్సీలు వల్ల రాకపోకలకు ఎటువంటి ప్రమాదం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## డాక్టర్ అందే చిట్టికొండకు ముద్రగడ గిరిబాబు పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 26:** ప్రముఖ ఆర్ఎంపి వైద్యుడు, డాక్టర్ అందే చిట్టికొండకు ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు.ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై హైదరాబాదు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని ప్రత్తిపాడులో తన నివాసం వద్ద విశ్రాంతి తీసికొంటున్నారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు ప్రజా డాక్టర్ గా పేరొందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ అందే చిట్టికొండని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుకోవడమే కాకుండా త్వరగా కోలుకోవాలని ముద్రగడ గిరిబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని తదితరులు ఉన్నారు.

## కాకినాడలో “మొంథా” తుఫాన్ 269 పునరావాస కేంద్రాలను గుర్తింపు

**కాకినాడ, అక్టోబర్ 26 ,పెన్ పవర్:**మొంథా తుఫాన్ ప్రభావంతో కాకినాడ జిల్లాపై అధికంగా ఉండే అవకాశాల నేపథ్యంలో, జిల్లాలో 269 పునరావాస కేంద్రాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ప్రకటించారు.కాకినాడ రూరల్ మండలంలో 7, కాకినాడ అర్బన్ 16, తాళ్లరేవు 20, కరప 1, కాజులూరు 26, పెదపూడి 1, సామర్లకోట 5, పిఠాపురం 24, గొల్లప్రోలు 14, యూ.కొత్తపల్లి 21, కిర్లంపూడి 21, జగ్గంపేట 18, రౌతులపూడి 14, తొండంగి 37, ఏలేశ్వరం 6, శంఖవరం 19, కోటనందూరు 16, పెద్దాపురం 3 పునరావాస కేంద్రాలు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.ఈ కేంద్రాలన్నీ ప్రభుత్వ భవనాలు, పాఠశాల భవనాలు, సంక్షేమ వసతి గృహాలు, గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేయబడ్డాయి. విద్యుత్, మంచినీరు, ఇతర సౌకర్యాలతో పాటు నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో ఉంచి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు.అదనంగా, భోజనాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి ప్రజలకు అందజేయడం, వడ్డించే వ్యక్తులను గుర్తించడం వంటి చర్యలతో పునరావాస కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యంగా పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజల భద్రత, సౌకర్యం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



# నాన్ స్టాఫ్ బస్ సర్వీస్ ను సింగిల్ స్టాప్ గా వయా అంబాజీపేట నడపాలి







**అంబాజీపేట, పెన్ పవ్ , అక్టోబర్ 26,** అమలాపురం నుండి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమహేంద్రవరానికి నాన్ స్టాప్ సర్వీస్ బస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, అయితే అమలాపురం నుండి ఈదరపల్లి-ముక్కామల బైపాస్ రహదారిపై కొత్తపేట, రావులపాలెం మీదుగా రాజమహేంద్రవరం చేరుకుంటుందని, ఈనెల 27 (నేడు) నుండి ప్రారంభిస్తున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. అమలాపురం నుండి ఈదరపల్లి-ముక్కామల బైపాస్ రోడ్డుపై వెళ్లే నాన్ స్టాప్ బస్ ను అంబాజీపేట రూటునకు మార్చి ఇక్కడ ప్రయాణీకులను ఎక్కించుకునేలా సింగిల్ స్టాప్ సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అంబాజీపేట మండలంలోని 16 గ్రామాలు ప్రజలతోపాటు పి.గన్నవరం మండలంలోని సుమారు ఎనిమిది గ్రామాల ప్రజలు ఈ సింగిల్ స్టాప్ సర్వీస్ బస్ ను ఉపయోగించుకుని విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారులు తమ ప్రయాణాన్ని వేగవంతం చేసుకోగలుగుతారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా ప్యాసింజర్ బస్ లతో పాటు కొన్ని ఎక్స్ప్రెస్ బస్సుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడిందని, దీంతో సకాలంలో రాజమహేంద్రవరం వెళ్లేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అమలాపురం- రాజమహేంద్రవరం నా స్టాఫ్ సర్వీస్ బస్ ను అంబాజీపేటలో సింగిల్ స్టాప్ గా నిలపడం వలన ప్రయాణికుల ఇబ్బందులు తొలిగే అవకాశం ఉందన్నారు. అలాగే రాజమహేంద్రవరం- అమలాపురం నాన్ స్టాప్ సర్వీస్ బస్ అమలాపురం వచ్చే సమయంలో అంబాజీపేటలో ఆపి ప్రయాణికులను దింపే సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. కొబ్బరికి వాణిజ్య కేంద్రంగా పేరొందిన అంబాజీపేట నుండి నిత్యం ఎంతోమంది వ్యాపార లావాదేవీలు నిర్వహించేందుకు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ తో పాటు ఎయిర్పోర్టుకు కూడా వెళ్లే ప్రయాణికులకు సింగిల్ నాన్ స్టాప్ బస్సు సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అమలాపురం- కాకినాడ నాన్ స్టాప్ సర్వీస్ బస్సు ఎర్ర వంతెన వద్ద ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్ వద్ద ఆపుతున్న విధంగా, అంబాజీపేటలో టికెట్ కౌంటర్ ఏర్పాటు చేసి అమలాపురం- రాజమహేంద్రవరం నాన్ స్టాప్ బస్సులు ఆపే విధంగా ఆర్టీసీ అధికారులు ఆలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే అంబాజీపేట-పి.గన్నవరం మండలాల ప్రజల విజ్ఞప్తిని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటి పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) రద్దు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్




**రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 26:-** తుపాను కారణంగా ఈనెల 27వ తారీకు సోమవారం జరగవలసిన పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) రద్దు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈనెల 27వ తారీకు సోమవారం జరగవలసిన పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) ఈ వారం రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మారుమూల గ్రామాల నుండి గ్రీవెన్స్ కు వచ్చే ప్రజలు గమనించగలరని ఆయన తెలిపారు. ఈ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున వర్షాలు తగ్గేవరకు మారుమూల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటవద్దని ప్రాజెక్ట్ అధికారి ప్రజలకు తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



ఎంపీపీ బోయిన కుమారి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26:**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం గూడెం కొత్త వీధి మండల పరిధిలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో మొండిగడ్డ పంచాయతీ గింజంగి,తోటల గొంది గ్రామాలలో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని "ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయవద్దు! ప్రజల హక్కులను రక్షించండి!" అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక వార్డ్ సభ్యులు, పంచాయతీ అధ్యక్షులు జి.సత్తి బాబు,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,నాయకులు జర్త బాలన్న, వెంకట్, ఎల్. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేద విద్యార్థులకు వరమని, వాటిని ప్రైవేట్ రంగానికి అప్పగించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# మొంథా తుఫాన్ తో జాగ్రత్త సుమీ!

కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26** :మొంథా తుఫాన్ తో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ మండల వాసులకు హెచ్చరికలు జారీ చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఎవరు కొండవాగులు, నదులు చెరువులు వంటి ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తుఫాను మూడు రోజులు పాటు దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు రాత్రి సమయాల్లో ప్రయాణాలు రద్దు చేసుకోవాలని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో భయంకరమైన గాలులు వర్షం వచ్చే సమయాల్లో విద్యుత్తు స్తంభాలు, పాడుబడిన భవనాలు, భారీ వృక్షాలు దగ్గర నిలబడి ఉండకూడదన్నారు. మండల ప్రజలకు ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా సహాయం కొరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్ కి 9440904241 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# వారపు సంతలో వాహన తనిఖీలు...!



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26** : మండల కేంద్రమైన వారపు సంతలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఆదివారం రాజేంద్రపాలెం వారపు సంతలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను ఆరా తీసి విడిచిపెడుతున్నారు. అలాగే తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వాహన చోదకులకు సూచిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ వద్దని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహన చోదకులకు హెచ్చరించారు. అలాగే వారపు సంతకు వచ్చిన గిరిజనులకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సూచించారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం..

రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..





**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 26:**రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మానవత్వాన్ని చాటుకున్నారు. సీతానగరం మండలంలోని జాలిమూడి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో తన జీవనాధారం కోల్పోయిన బాధితురాలు సిదే రత్నకుమారి కుటుంబానికి రుడా చైర్మన్ అండగా నిలిచారు. ఈ సందర్భంగా సిదే రత్నకుమారి నడుపుతున్న బడ్డీ కొట్టు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఈ విషయం తెలుసుకున్న బొడ్డు వెంకటరమణ చౌదరి వెంటనే స్పందించి బాధితురాలిని పరామర్శించారు.నష్టపోయిన ఆమె బడ్డీ కొట్టును తిరిగినిర్మించుకునేందుకు కుటుంబానికి తాత్కాలిక ఊరట కల్పించేందుకు గాను బొడ్డు వెంకటరమణ చౌదరి తమ వంతుగా కొంత నగదును ఆర్థిక సహాయాన్ని రత్నకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుచిట్టూరి రంగారావు, నాయకులు పాతూరి శ్రీనివాసరావు, పోలిన రమేష్, దాసరి కోటేశ్వరరావు, పెండ్యాల బాబు, తదితర పాల్గొన్నారు,

# సాంకేతిక కారణాలతో పిఎం జన్మన్ గృహాలు బిల్లులు నిలుపుదల

గృహనిర్మాణ సంస్థ జీకే వీధి ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 25**:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో అమలు జరుగుతున్న పథకం ప్రధాన జనజాతి న్యాయ మహాన్ అభియాన్ (పీ ఏం జన్మన్) పథకంలో జిల్లావ్యాప్తంగా 3480 లబ్ధిదారులకు సంబంధించి సాంకేతిక కారణం దృష్ట్యా గృహాలు మొదలు పెట్టడానికి సాధ్యపడటంలేదని గృహనిర్మాణ సంస్థ గూడెం కొత్త వీధి ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సాంకేతిక సమస్య పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ద్వారా లేఖ ద్వారా కేంద్ర ఆర్భుత్వానికి నివేదించడం జరిగిందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమస్య పరిష్కరించిన వెంటనే పైన పేర్కొన్న లబ్ధిదారులందరికీ గృహాలు మంజూరు కానున్నాయి. కావునా సాంకేతిక సమస్య ఉత్పన్నం అయినా లబ్ధిదారులు ఎట్టి పరిస్థితిలో ఆందోళన చెందనవసరం లేదని ఆమె తెలియజేశారు. ప్రస్తుతం అమలు లో ఉన్న ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు కూడా ఈ నెల8 వ తేదీ నుండి పరిపాలన సంబంధిత సాంకేతిక కారణం దృష్ట్యా ప్రభుత్వం బిల్లులు నిలుపుదల చేసి ఉందని ఈ సాంకేతిక లోపాలను లబ్ధిదారులు గమనించాలని విజ్ఞప్తి చేసారు.

# ఉత్తమ కాఫీ రైతు అవార్డు అందుకున్న అడపా లక్ష్మి



సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా సన్మానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26:**సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు చేస్తూ ఆదర్శంగా నిలిచిన అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, జర్రెల పంచాయతీకి చెందిన నిట్టమామిడి పాలెం గ్రామానికి చెందిన కాఫీ రైతు అడపా లక్ష్మికి ప్రతిష్ఠాత్మకమైన "ఉత్తమ కాఫీ రైతు అవార్డు" లభించింది.ఈ అవార్డును పద్మశ్రీ ఐ.వి. సుబ్బారావు రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో మెరుగైన పంటలు పండిస్తున్న రైతులకు ప్రదానం చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆదివారం హైదరాబాద్‌లోని స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడపా లక్ష్మికి అవార్డును అందజేసి అభినందించారు.సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు చేసి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచిన అడపా లక్ష్మి కృషిని పలువురు ప్రశంసించారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూ జ్వాల " కామ్రేడ్ గోడ్డేటి దేముడు"

అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26:**గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ద్యేయంగా పనిచేసిన మహెూజ్వాల కామ్రేడ్ గోడ్డేటి దేముడు అని ఆయన కుమార్తె అరకు మాజీ, ఎంపీ ,వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోడ్డేటి మాధవి అన్నారు. ఆదివారం మండలంలో వెలగల పాలెం గ్రామంలో గోడ్డేటి దేముడు స్మృతి వనములో దేవుడు 10వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి మాట్లాడుతూ...చింతపల్లి నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి గిరిజన మైదాన ప్రాంత ప్రజల్లో గుండెల్లో దేవుడై నిలిచి ఉన్నారని అన్నారు. దేవుడు మరణించి పదేళ్లు అయిన జనం మధ్యలో ఉన్నట్లు ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతంలో అనేక భూ పోరాటాలు చేసి వేలాదిమంది గిరిజనుల బ్రతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తిని కొనియాడారు. ఆయన కుమార్తెగా పుట్టడం తాము చేసుకున్న అదృష్టమని అభిప్రాయపడ్డారు అనంతరం అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ... దారిద్ర రేఖ దిగువనున్న వారి బ్రతుకులలో వెలుగులు నింపేందుకు పోరాటాలు చేసినప్పుడే నిస్వార్థ నాయకుడైన గోడ్డేటి దేవుడికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ముందుగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, రామనాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు గురు బాబు, మాజీ సర్పంచులు గుమ్మ రాంబాబు, నీలపు సూరిబాబు, నానాజీ, ఉద్యోగులు ఉపాధ్యాయులు, గోడ్డేటి దేముడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భజన భజన... పాక్ పెద్దలపై ట్రంప్ పొగడ్తల వర్షం!



**హైదరాబాద్ పెన్ పవర్:** గతం మరిచిపోయో ఏమో తెలియదు కానీ గత కొంతకాలంగా పాకిస్థాన్ తో తెగ రాసుకు పూసుకు తిరిగేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ కు ప్రత్యేక విందు ఇస్తున్నారు.. పాక్ ప్రధానితో కలిసి తిరుగుతున్నారు.. అంతర్జాతీయ వేదికలమీద అడిగిమరీ పొగిడించుకుంటున్నారు. ఈ క్రమంలో ట్రంప్ కూడా భజన మొదలుపెట్టడం గమనార్హం!అవును... ఇజ్రాయెల్ – హమాస్ ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులో శాంతి ఒప్పందం జరిగిన సందర్భంగా ట్రంప్ ని ఉద్దేశించి ప్రసంగించిన పాకిస్థాన్ ప్రధాని షరీఫ్... తన ఐదు నిమిషాల ప్రసంగంలో ట్రంప్ పై పొగడ్తల వర్షం కురిపించారు. ఇందులో భాగంగా... అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యిందని అన్నారు.ఇదే సమయంలో.. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడుతూ... శాంతిని పెంపొందించడానికి ట్రంప్ చేసిన అద్భుతమైన, అసాధారణ కృషికి గుర్తింపుగా.. పాకిస్తాన్ ఆయనను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసింది. ఆయన ప్రేమకు మనం చేయగలిగినది ఇదేనని నేను భావిస్తున్నాను అని అన్నారు.

**ఇప్పుడు ట్రంప్ వంతు..!:**

ఓ పక్క అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్ మునీర్ లు పొగడ్తల వర్షాలు కురిపిస్తోన్న వేళ.. ఆదివారం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధిపతి అసిమ్ మునీర్ లను డొనాల్డ్ ట్రంప్ ప్రశంచించారు. ఇందులో భాగంగా వారిరువురూ గొప్ప వ్యక్తులు అని అన్నారు. ఇదే సమయంలో.. పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ వివాదాన్ని త్వరగా పరిష్కరిస్తానని ప్రతిజ్ఞ చేశారు.మలేషియాలోని కౌలాలంపూర్ లో జరిగిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరైన సందర్భంగా థాయిలాండ్ – కంబోడియా శాంతి ఒప్పందంపై సంతకం చేసిన సమయంలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రంప్.. తన పరిపాలనలోని ఎనిమిది నెలల్లో ముగించిన ఎనిమిది యుద్ధాలలో ఇది (థాయ్ – కంబోడియా మధ్య ఘర్షణ) ఒకటి అని అన్నారు.ఈ నేపథ్యంలోనే... 'పాకిస్తాన్ %–% ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయని విన్నప్పటి నుంచి దాన్ని ఆపడం మిగిలి ఉందని భావిస్తున్నాను.. నేను దానిని చాలా త్వరగా పరిష్కరిస్తాను.. నాకు వారిద్దరూ తెలుసు.. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాన మంత్రి గొప్ప వ్యక్తులు, మేము దానిని త్వరగా పూర్తి చేయబోతున్నాం అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు' అని ట్రంప్ అన్నారు.

**ఇదే ఫస్ట్ టైమ్ కాదు..!:**

పాకిస్థాన్ ప్రధాని, ఆర్మీ చీఫ్ లపై పొగడ్తల వర్షం కురిపించడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోసం అమెరికాలో ఉన్నప్పుడు పాకిస్తాన్ ప్రధాని.. ట్రంప్ ను వైట్ హౌస్ లో కలిశారు. వారి సమావేశానికి ముందు ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ వారిని తెగ ప్రశంసించారు.ఇందులో భాగంగా.. "వాస్తవానికి, మనకు ఒక గొప్ప నాయకుడు వస్తున్నారు.. పాకిస్తాన్ ప్రధాన మంత్రి వస్తున్నారు.. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ వస్తున్నారు.. ఫీల్డ్ మార్షల్ చాలా గొప్ప వ్యక్తి.. ప్రధాన మంత్రి కూడా అంతే.. వారు వస్తున్నారు.." అని చెప్పుకొచ్చారు. మరోవైపు, అసిమ్ మునీర్ ఈ సంవత్సరం రెండుసార్లు వాషింగ్టన్ కు వెళ్లారు.

# కింజరాపు ఫ్యామిలీలో కొత్త సంబరం... పిక్స్ వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** కింజరాపు ఫ్యామిలోకి ఇటీవల వారసుడొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మరోసారి తండ్రయ్యారు. రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు పండంటి మగబిడ్డ జన్మించాడు. శ్రావ్య ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో ఆగస్టు 13న పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ క్రమంలో తాజాగా ఆ బిడ్డకు నామకరణ వేడుక జరిగింది.అవును... రామ్మోహన్ నాయుడికి తొలి సంతానంగా పాప ఉండగా.. రెండో సంతానంగా బాబు పుట్టిన సంగతి తెలిసిందే. కింజరాపు ఫ్యామిలీలోకి వారసుడు రావడంతో ఎర్రన్నాయుడు మళ్లీ పుట్టారంటూ కింజరాపు కుటుంబ అభిమానులు సంతోషంలో ఉన్నారు. వారి సంతోషాన్ని రెట్టిపుచేస్తూ అన్నట్లుగా.. ఎర్రన్నాయుడు గౌరవార్థం ఆ బిడ్డకు ప్రేమగా శివన్ ఎర్రన్నాయుడు అని పేరు పెట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి అనేక మంది నాయకులు హాజరయ్యారు. ఇందులో ప్రధానంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తో పాటు రామ్మోహన్ నాయుడి బాబాయ్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు హాజరయ్యారు. వీరితోపాటు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించారు.కాగా... రామ్మోహన్ నాయుడు, శ్రావ్యల వివాహం 2017లో జరిగింది. వీరికి తొలి సంతానంగా పాప ఉండగా.. రెండో సంతానంగా బాబు పుట్టాడు. రామ్మోహన్ నాయుడు 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా టీడీపీ తరపు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేందమ్రంత్రి వర్గంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు.

**రామ్మోహన్ నాయుడు కుమారుడికి లోకేష్ ఆశీస్సులు!:**

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష.. గత నెల మొదటివారంలో ఢిల్లీలోని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా... రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు జన్మించిన కుమారుడిని ఆయన ఆశీర్వదించారు. బాబును ఎత్తుకొని ముద్దాడారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి మాధవీలతని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.

# షాకింగ్... దేశంలో ఐదు మంది పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైద్యంలో నిర్లక్ష్యం జరిగితే ఎలాంటి ఘోరాలు జరుగుతాయనేది తెలిపే మరో షాకింగ్ ఘటన జార?ండ్ లో తెరపైకి వచ్చింది. పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలో వైద్య నిర్లక్ష్యం కారణంగా దిగ్భ్రాంతికరమైన కేసు బయటపడింది! ఇందులో భాగంగా... చైబాసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త మార్పిడి తర్వాత ఏడేళ్ల తలసేమియా రోగితో సహా కనీసం ఐదుగురు పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తెలిసింది.అవును.. వైద్యం నిర్లక్ష్యం కారణంగా పాపం పుణ్యం తెలియని ఐదుగురు పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తేలిన ఘటన జార?ండ్ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది.. దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన అంతటా ఆగ్రహాన్ని, భయాందోళనలను రేకెత్తించింది. దీనితో రాంచీ నుండి ఉన్నత స్థాయి వైద్య బృందం తక్షణ దర్యాప్తు చేపట్టింది.శుక్రవారం చైబాసా సదర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ లో తలసేమియా బాధిత బాలుడికి హెచ్.ఐ.వీ. సోకిన రక్తం ఎక్కించారని అతని కుటుంబం ఆరోపించినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శనివారం బృందం తనిఖీ సమయంలో.. తలసేమియాతో బాధపడుతున్న మరో నలుగురు పిల్లలు హెచ్.ఐ.వీ. పాజిటివ్ గా ఉన్నట్లు తేలింది. దీనితో ప్రభావితమైన మైనర్ల మొత్తం సంఖ్య ఐదుకు చేరుకుంది.ఈ విషయం వెలుగులోకి రావడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ దినేష్ కుమార్... తలసేమియా రోగికి కలుషితమైన రక్తం ఎక్కించబడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని.. దర్యాప్తు సమయంలో బ్లడ్ బ్యాంకులో కొన్ని వ్యత్యాసాలు బయటపడ్డాయని.. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.

ఈ నేపథ్యంలో... డాక్టర్ శిప్రా దాస్, డాక్టర్ పాశ్వాన్, డాక్టర్ భగత్, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సుశాంత్ కుమార్, డాక్టర్ శివచరణ్, డాక్టర్ మిను కుమారిలతో కూడిన దర్యాప్తు బృందం బ్లడ్ బ్యాంక్ కేంద్రంతో పాటు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ) రెండింటినీ తనిఖీ చేసింది. ఈ సందర్భంగా... బాధిత పిల్లల కుటుంబాలతో కూడా ఈ బృందం మాట్లాడింది.ఈ సందర్భంగా స్పందించిన జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సుశాంత్ కుమార్.. ఇన్ఫెక్షన్ ఎలా వ్యాపిస్తుందో తెలుసుకోవడానికి సమగ్ర దర్యాప్తు జరుగుతోందని అన్నారు. అయితే, రక్త మార్పిడి ద్వారా మాత్రమే ఇన్ఫెక్షన్ వచ్చిందని నిర్ధారించడం తొందరపాటు అవుతుందని.. కలుషితమైన సూదులకు గురికావడం వంటి ఇతర కారణాల వల్ల కూడా హెచ్.ఐ.వీ. సంక్రమణ సంభవించవచ్చని పేర్కొన్నారు.

# సల్మాన్ ను ఉగ్రవాదిగా ప్రకటించిన పాక్.. థాంక్స్ చెప్పిన బలుచిస్తాన్!



**హైదరాబాద్ పెన్ పవర్:** బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్ ను పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది! ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా సల్మాన్ ఖాన్ ను నాల్గవ షెడ్యూల్ లో ఉంచింది. ఈ జాబితా ఉగ్రవాద నిరోధక చట్టం కిందకు వస్తుంది. ఇందులో వ్యక్తులు పాకిస్తాన్ లో చట్టపరమైన చర్యలకు లోబడి ఉంటారు. దీంతో ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.అవును... సల్మాన్ ఖాన్ ను ఉగ్రవాదిగా ప్రకటిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది! ఈ మేరకు దీనిపై ఆ దేశ ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. సల్మాన్ ఖాన్ పై పాకిస్థాన్ ప్రభుత్వం ఈ రేంజ్ లో నిర్ణయం తీసుకోవడానికి ఆయన చేసిన ఆ ప్రసంగం, పాక్ కు అంతగా కోపం తెప్పించిన ఆ మాటలేమిటనేది ఇప్పుడు చూద్దామ్... ! వివరాల్లోకి వెళ్తే... సల్మాన్ ఖాన్ ఇటీవల సౌదీ అరేబియాలో జరిగిన 'జాయ్ ఫోరం 2025' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైకందుకున్న ఆయన... బలూచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా చెబుతూ మాట్లాడారు. దీంతో.. ఈ వ్యాఖ్యలపై పాకిస్థాన్ రగిలిపోవడం మొదలుపెట్టింది. మరోవైపు సల్మాన్ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఇంతకీ సల్మాన్ ఖాన్ ఏమన్నారంటే.. "భారతీయ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుంది.. ఒక హిందీ సినిమాను సౌదీ అరేబియాలో విడుదల చేస్తే తప్పకుండా సూపర్ హిట్ అవుతుంది.. ఆపై తెలుగు, తమిళ్, మలయాళ సినిమాలు కూడా ఇక్కడ కోట్ల రూపాయలు రాబడుతున్నాయి. దీనంతటికీ కారణం పలు దేశాలకు చెందిన ప్రజలు సౌదీలో ఉండటమేనని చెప్పాలి" అని మొదలుపెట్టారు.

అనంతరం... "బలూచిస్తాన్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ నుంచి వచ్చిన ప్రజలు ఇక్కడ ఎక్కువగా ఉన్నారు" అని సల్మాన్ ఖాన్ కొనసాగించారు. అంటే... ఈ మాటల్లో బలూచిస్తాన్ వేరే దేశం అనే అర్థం వచ్చే విధంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై బలుచిస్తాన్ వేర్పాటు వాదులు సల్మాన్ కు సోషల్ మీడియా వేదికగా థాంక్స్ చెబుతూ పోస్టులు పెడుతున్నారు.

ఇందులో భాగంగా... 'సల్మాన్ నిజం మాట్లాడారు.. బలూచిస్థాన్ ఒక ప్రత్యేక దేశం యొక్క భూమి.. ఇది ఒక చారిత్రక వాస్తవం.. బలూచిస్థాన్ పాకిస్తాన్ లో భాగం కాదు.. అది ఆక్రమిత భూభాగం.. మేము బలూచిస్థాన్ నుండి సల్మాన్ బాయ్ ని ప్రేమిస్తున్నాము' అంటూ పోస్టులు పెడుతున్నారు'. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం మరింత రగిలిపోయింది!

కాగా.... ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉన్న బలూచిస్తాన్ చాలా వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయింది. ఇక్కడ ఖనిజ వనరులు పాకిస్థాన్ ఖజానాకు వరంగా మారాయి. ఒక్కమాటలో చెప్పాలంటే... ఈ ప్రాంతంలో ఉన్న బంగారం, బొగ్గు, రాగి, చమురు ఆ దేశ ఖజానాను కాపాడుతున్నాయి. అయినప్పటికీ.. బలూచిస్తాన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పాక్ నిర్లక్ష్యంగానే ఉంటోంది.దీంతో... పాక్ ప్రభుత్వ వైఖరిపై బలుచిస్తాన్ ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. ఫలితంగా రాజకీయ అనిశ్చితి ఏర్పడటం, ఆపై వేర్పాటువాదులు శక్తిమంతమవ్వడం జరిగింది. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసుకునే స్థాయికి బలూచిస్తాన్ చేరుకుంది. చాలా కాలంగా పాక్ కు పక్కలో బల్లెంలా తయారైంది. ఈ నేపథ్యంలో.. బలుచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా సల్మాన్ ప్రస్థావించేసరికి పాక్ రగిలిపోతుంది!

# పవన్ అపాయింట్మెంట్ ఇస్తే భీమవరం గుట్టు రట్టు చేస్తా !



**హైదరాబాద్ పెన్ పవర్:** భీమవరం డీఎస్పీ ఇష్యూ గోదావరి జిల్లాలలో ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. పవన్ ఏ ముహూర్తాన ఆయన పైన సీరియస్ అయ్యారో తెలియదు కానీ అది రాజకీయంగానూ ప్రకంపనలు సృష్టిస్తోంది. డీఎస్పీ మీద నివేదిక ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కోరారు. ఆ మీదట హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ పవన్ ఈ విషయంలో జోక్యం చేసుకోవడంలో తప్పులేదని అన్నారు. ఇక భీమవరం డీఎస్పీ మంచి వారే అని ఉప సభాపతి రఘురామ క్రిష్ణం రాజు కూడా చెప్పారు. ఇపుడు ఈ ఇష్యూలోకి భీమవరం నుంచి 2019లో వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి పవన్ ని ఓడించిన గ్రంధి శ్రీనివాస్ ఎంట్రీ ఇచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భీమవరం డీఎస్పీ విషయంలో రఘురామ చెప్పిందే నూరు శాతం నిజం అని చెప్పడం విశేషం అయితే భీమవరంలో చాలానే జరుగుతున్నాయని వాటి మీద మొత్తం గుట్టుమట్లు అన్నీ పవన్ ని స్వయంగా కలిసి అన్ని విషయాలు తానే స్వయంగా వివరిస్తారు అంటున్నారు.

**గుట్టు రట్టు చేస్తా :**

భీమవరంలో ఏమి జరుగుతోంది పేకాట జూదాల వెనక ఏమిటి అసలు మ్యాటర్ ఎవరేంటి ఈ దందా వెనక ఎవరున్నారు అన్న దాని మీద మొత్తం గుట్టుని తాను విప్పుతాను అని గ్రంధి శ్రీనివాస్ అంటున్నారు. ఇక డీఎస్పీ జయసూర్య మీద కూటమిలో కొందరు మద్దతుగా మాట్లాడుతూంటే మరికొందరు వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భీమవరం డీఎస్పీకే మద్దతుగా మాట్లాడడం విశేషంగా అంతా చూస్తున్నారు. అంతే కాదు ఆయన కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గడచిన పదిహేడు నెలల కాలంలో పద్నాలుగు నెలల పాటు సాగిన పేకాట దందాలను ఉక్కు పాదంతో డీఎస్పీ అణచివేశారు అని చెప్పారు. అందుకే ఇపుడు ఆయన మీద పనిగట్టుకుని కొంతమంది పవన్ కి ఫిర్యాదు చేశారు అని హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఇది ఒక్కసారిగా కూటమిలోనూ సీరియస్ చర్చకు తావిస్తోంది.

**స్పందించడం అభినందనీయం :**

భీమవరంలో పేకాట జూదం వంటి విషయంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ స్పందించడం అభినందనీయం అని అంటున్నారు. అయితే అసలు విషయాలు చాలానే ఉన్నాయని గ్రంధి శ్రీనివాస్ చెప్పడం గమనార్హం. భీమవరంలో ఏమి జరుగుతోంది అన్నది పవన్ కి పూర్తిగా తెలియచేయాలన్నది తన ఉద్దేశ్యం అన్నారు. అందుకే తానే స్వయంగా పవన్ కి తొందరలో కలసి అసలు భీమవరంలో ఏమి జరుగుతోంది అన్నది పూర్తి స్థాయిలో వివరిస్తాను అని సంచలన ప్రకటన చేశారు. భీమవరంలో జూద శిబిరాల లోగుట్టు ఏంటో పవన్ కే అన్ని విషయాలు చెప్పి లోగుట్టు పూర్తిగా బట్టబయలు చేస్తాను అని గ్రంధి శ్రీనివాస్ అంటున్నారు. అయితే తనకు పవన్ అపాయింట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు.

**మామూళ్ళు ఆగిపోయాయనే :**

ఇంతటితో గ్రంధి శ్రీనివాస్ ఊరుకోలేదు. మామూళ్ళు ఆగిపోయాయనే కొందరు పనిగట్టుకుని భీమవరం డీఎస్పీ మీద లేని పోనివి పవన్ కి చెప్పారు అని ఆయన అంటున్నారు. క్లబ్ ల ద్వారా భారీగా అక్రమార్జన గత పద్నాలుగు నెలలుగా కొందరికి దక్కిందని గడచిన మూడు నెలలుగా అది ఆగిపోవడంతోనే వారు ఈ రకంగా చేస్తున్నారు అని అన్నారు. ఇంతకీ ఎవరు వారు అని మీడియా ప్రశ్నించగా ఎవరేమిటో భీమవరం ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. ఒక్కసారి వారిని అడిగితే అంతా తెలుస్తుందని అన్నారు. ఈ విషయంలో పూర్తి సమాచారం తన దగ్గర ఉందని కూడా గ్రంధి చెప్పడం విశేషం.

**అసలు మ్యాటర్ ఏంటో :**

భీమవరం డీఎస్పీ విషయం, అలాగే జూద శిబిరాల వెనక దందాలు అసలు గుట్టు ఏమిటి అన్నది తనకు తెలుసు అని మాజీ ఎమ్మెల్యే చెప్పడం విశేషం. ఇవన్నీ కూడా పవన్ కే పూర్తి సమాచారం ఇస్తామని ఆయన చెప్పారు. అంతే కాదు ఆయన పవన్ ని కలిస్తే కేవలం భీమవరం పేకాట జూదం గురించే కాకుండా మొత్తం రాజకీయాల గురించి కూడా పూర్తి సమాచారం ఇచ్చే అవకాశం ఉంది అని అంటున్నారు. ఎవరేమిటి అన్నది కూడా ఆయన వివరిస్తారు అని అంటున్నారు.

**గ్రంధి రాజకీయమేంటి :**

ఇదిలా ఉంటే గ్రంధి శ్రీనివాస్ ఒకనాడు పవన్ ని ఘాటుగా విమర్శించారు. ఆయన వైసీపీలో అయిదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా ఉన్నపుడు పవన్ మీద తీవ్ర స్థాయిలోనే విమర్శలు చేసేవారు. అయితే 2024లో ఓటమి పాలు అయ్యాక ఆయన నెమ్మదిగా వైసీపీకి దూరం అయ్యారు. ఆయన కుదిరితే టీడీపీ లేకపోతే జనసేనలో చేరాలని చూస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇంతవరకూ ఆయన గ్రీన్ సిగ్నల్ అయితే ఏ వైపు నుంచి రాలేదని అంటున్నారు. ఈ క్రమంలో భీమవరంలో పేకాట జూదం ఇష్యూ హైలెట్ కావడంతో దానిని ముందు పెట్టుకుని పవన్ ని కలిసే ప్రయత్నం చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. భీమవరంలో అంగబలం అర్థబలం కలిగిన నేతగా బలమైన నాయకుడిగా ఉన్న గ్రంధి శ్రీనివాస్ కి పవన్ కనుక అపాయింట్మెంట్ ఇస్తే భీమవరం రాజకీయం మొత్తంగా మారుతుంది అని అంటున్నారు. అయితే తాను ప్రస్తుతం రాజకీయాల నుంచి దూరంగా ఉన్నాను అని ఆయన చెప్పారు. తాను ఏ పార్టీలో చేరేది అన్నది ఇపుడే ఏమీ అనుకోలేదని చెప్పడం విశేషం.

# రోహిత్ శర్మ ఇంకా బరువు తగ్గుతాడు... అప్పుడు చూడండి: అభిషేక్ నాయర్

- అంతర్జాతీయ కెరీర్‌ను పొడిగించుకోవడంపై దృష్టి పెట్టిన రోహిత్ శర్మ
- 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా కఠిన కసరత్తులు
- ఇప్పటికే 11 కిలోల బరువు తగ్గి సరికొత్త లుక్‌లో హిట్‌మ్యాన్
- ఇష్టమైన వడాపావ్ తినడం మానేసి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వైనం
- ఇంకా బరువు తగ్గే అవకాశం ఉందని వెల్లడించిన కోచ్ అభిషేక్ నాయర్
- ఆస్ట్రేలియాతో సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపిక



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత అత్యుత్తమ వన్డే బ్యాటర్లలో ఒకడైన రోహిత్ శర్మ తన అంతర్జాతీయ కెరీర్‌ను మరింత కాలం కొనసాగించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించిన హిట్‌మ్యాన్, రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. దీని కోసం అతడు తన జీవనశైలిలో కీలక మార్పులు చేసుకున్నాడు. ఇప్పటికే 11 కిలోల బరువు తగ్గి సరికొత్త లుక్‌లోకి మారిన రోహిత్, భవిష్యత్తులో మరింత స్లిమ్ గా, ఫిట్ గా కనిపించే అవకాశాలు ఉన్నాయి.ఆస్ట్రేలియా పర్యటనకు ముందు రోహిత్ శర్మకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చిన భారత మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. "మూడు నెలల కఠోర శ్రమ, ఇష్టమైన ఆహారానికి దూరం, తీవ్రమైన శిక్షణ.. త్వరలో సౌతాఫ్రికాతో జరిగే సిరీస్‌లో మనం చూసేసరికి రోహిత్ మరికొన్ని కిలోలు తగ్గి కనిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని వ్యాఖ్యానించాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శతకం సాధించిన సందర్భంగా అభిషేక్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

గతంలో కూడా రోహిత్ ఫిట్‌నెస్‌పై మాట్లాడిన అభిషేక్ నాయర్.. తనకు అత్యంత ఇష్టమైన 'వడాపావ్' తినడం కూడా మానేసి, జిమ్‌లో ఒక బాడీబిల్డర్‌లా కసరత్తులు చేస్తున్నాడని తెలిపాడు. ఈ కఠోర శ్రమ ఫలితాలు ఆస్ట్రేలియా పర్యటనలో స్పష్టంగా కనిపించాయి. రోహిత్ తన స్లిమ్ లుక్‌తో ఎన్నో ప్రశంసలు అందుకున్నాడు.తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. సిడ్నీలో జరిగిన ఆఖరి వన్డేలో విరాట్ కోహ్లీతో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో ఓడి సిరీస్ కోల్పోయిన శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు, ఈ విజయంతో క్లీన్‌స్వీప్ ముప్పు నుంచి తప్పించుకుంది.

# ఆసీస్ గడ్డపై కోహ్లీ రికార్డ్ బద్దలుకొట్టిన రోహిత్: తొలి విదేశీ ప్లేయర్‌గా హిట్ మ్యాన్ రేర్ ఫీట్



**హైదరాబాద్ పెన్ పవర్:** సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. 125 బంతుల్లో 121 పరుగులు చేసి టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ సెంచరీ ద్వారా రోహిత్ శర్మ ఓ అరుదైన ఘనత సాధించాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వెనక్కినెట్టి ఆస్ట్రేలియాలో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన తొలి విదేశీ ఆటగాడిగా హిట్ మ్యాన్ రికార్డ్ నెలకొల్పాడు. మూడో వన్డేకు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో చెరో ఐదు శతకాలు బాది సంయుక్తంగా ఫస్ట్ ప్లేస్?లో ఉన్నారు. సిడ్నీ వన్డేలో సెంచరీ చేయడం ద్వారా కోహ్లీని వెనక్కి నెట్టి రోహిత్ ఈ జాబితాలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు. దీంతో పాటు హిట్ మ్యాన్ మరో రికార్డ్ కూడా నెలకొల్పాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో ఇండియా తరుపున అన్ని ఫార్మాట్లలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు (15787 ) చేసిన తొలి బ్యాటర్?గా రికార్డ్ సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ టీమిండియా డేరింగ్ అండ్ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ (15758) పేరిట ఉండేది. సిడ్నీ వన్డేలో సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మ సెహ్వాగ్ రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రోహిత్ శర్మ తర్వాతే ఉండటం గమనార్హం.

# భారత్‌తో సెమీ ఫైనల్.. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ దూరం



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 సెమీ ఫైనల్‌లో భారత్‌కు కఠిన ప్రత్యర్థి ఎదురైంది. వరల్డ్ కప్ కలను నెరవేర్చుకోవాలంటే ముందుగా సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించాల్సి ఉంటుంది. అక్టోబర్ 30న నవీ ముంబయిలో జరగనున్న ఈ కీలక మ్యాచ్‌కు ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ దూరమయ్యే అవకాశముంది. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌కు ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా హీలీ గాయపడింది. పిక్క కండరానికి గాయమవడంతో ఇంగ్లాండ్, సౌతాఫ్రికా మ్యాచ్‌లకు దూరమైంది. అయితే, ఆ రెండు మ్యాచ్‌ల్లో అలీసా లేని లోటు కనిపించలేదు. రెండింటిలోనూ ఆస్ట్రేలియా భారీ విజయం సాధించింది. తాజాగా అలీసా గాయం గురించి ఆసీస్ హెడ్ కోచ్ షెల్లీ నిట్కే అప్‌డేట్ ఇచ్చారు. హీలీ ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోలేదని ఆదివారం పేర్కొన్నారు.'అలీసా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. ఆమె పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. సెమీ ఫైనల్‌కు ఇంకా సమయం ఉంది. అప్పటికల్లా హీలీ కోలుకుని సెమీస్‌లో ఆడుతుందని ఆశిస్తున్నాం' అని ఆసీస్ హెడ్ కోచ్ తెలిపారు.ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లే ఆడిన హీలీ 294 పరుగులు చేసింది. భారత్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో అలీసా ఆకాశమే హద్దుగా చెలరేగింది. 107 బంతుల్లోనే 21 ఫోర్లు, 3 సిక్స్‌లతో 142 పరుగులు చేసి టీమ్ఇండియా నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంది. బంగ్లాదేశ్‌పై కూడా సెంచరీ (113లి) చేసింది. టీమ్ఇండియా చివరగా 2017 వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్ చేరింది. అప్పుడు సెమీస్‌లో ఆస్ట్రేలియాపైనే గెలిచింది.

# 2026లో మెగాస్టార్ హ్యాట్రిక్... కాస్కోండి నా సామిరంగా..!







పదేళ్ల గ్యాప్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి రీ ఎంట్రీ ఇచ్చి గ్యాప్ లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నారు. రీ ఎంట్రీ తర్వాత ఖైదీ నెంబర్ 150 సూపర్ హిట్. ఆ తర్వాత ఆచార్య డిజాస్టర్, గాడ్ ఫాదర్ అంచనాలు అందుకోలేదు. వాల్తేరు వీరయ్య హిట్ అయితే భోళా శంకర్ బాగా నిరాశ పరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు యేడాది పాటు చిరును వెండి తెరమీద చూడలేదు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ యేడాదే థియేటర్లలోకి రావాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ ఉన్న సినిమా కావడంతో పాటు కొన్ని రీ షూట్లు చేయాల్సి రావడం ఇవన్నీ కలిసి ఈ సినిమా నత్తనడకకు కారణమయ్యాయి. దీంతో విశ్వంభర 2026 సమ్మర్‌కు వెళ్లిపోయింది. చిరు కూడా ఒకానొక టైంలో విశ్వంభర విషయంలో ఏమంత ఆసక్తి చూపించలేదు.మధ్యలో అనిల్ రావిపూడి సినిమా సెట్ కావడంతో చిరు ఆసక్తి అంతా ఈ సినిమా మీదే ఉండిపోయింది. అలా మన శంకరవర ప్రసాద్ గారు వచ్చే సంక్రాంతికి శరవేగంగా ముస్తాబు అవుతోంది. ఈ క్రమంలోనే 2026లోనే చిరు మూడు సినిమాలతో హ్యాట్రిక్ కొట్టనున్నారు. ముందుగా సంక్రాంతికి మన శంకరవర ప్రసాద్ గారు వస్తుంది. సమ్మర్‌లో విశ్వంభర రిలీజ్‌కు రెడీ అవుతోంది. విశ్వంభర షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయ్యింది. చిన్న ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేసి సమ్మర్‌కు రిలీజ్ చేస్తున్నారు. బింబిసారతో మెప్పించిన మల్లిడి వశిష్ట్ రెడ్డి ఈ సినిమా దర్శకుడు.

ఈ రెండు సినిమాలు కాకుండా చిరు నుంచి వచ్చే యేడాదే ముచ్చటగా మూడో సినిమా కూడా వస్తోంది. చిరు – బాబి కాంబినేషన్‌లో తెరకెక్కే సినిమాను కూడా దసరాకు రిలీజ్ అనుకుంటున్నారు. ఆల్రెడీ వాల్తేరు వీరయ్య సూపర్ హిట్ అయ్యాక.. వీరి కాంబోలో వస్తోన్న సినిమా కావడంతో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సినిమాను చకచకా పూర్తి చేసి అయితే దసరా లేకపోతే దీపావళికి రిలీజ్ చేయాలన్నది మేకర్స్ ప్లాన్. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేయబోతున్నాడు చిరు. ఇక మెగా ఫ్యాన్స్‌ను వచ్చే యేడాది ఈ వరుస పండగలతో అస్సలు ఆపలేం కదా..! మరో ఇంట్రస్టింగ్ ఏంటంటే చిరు – దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమా కూడా 2026లోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com